# జనవాహిని

ఎడిటర్: పెద్ది సొమ్ము పబ్లిషర్ : తెలంగాణ శుక్రవారం 08-5-2024 సంపుటి :1 సంచిక :12 పేజీలు : 8 వెల : 5-00


## సాయిపల్లవి బర్త్‌డే.. విషెస్ చెప్పిన తండేల్ టీమ్




8లో

## ఎన్నికలపైనే ఆంధ్రా భవిష్యత్

- విశాఖ స్టీల్ ప్లాంట్ రక్షణ జరగాలి
- విశాఖ గాజువాకలో భారీ బైక్ ర్యాలీ
- సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు



2లో

## సిఎం జగన్ విదేశీ పర్యటనపై విచారణ

14కు వాయిదా వేసిన సిబిఐ కోర్టు




2లో

## ఎన్నికల ప్రచారం ప్రాథమిక హక్కు కాదు

- రాజ్యాంగం కల్పించిన హక్కు కూడా కానేకాదు

-కేజ్రీవాల్ మధ్యంతర బెయిల్‌పై ఇడి అఫిడవిట్



2లో



# ఏమీ చేయని బిజెపి కి ఓటు ఎందుకు వేయాలి

- భూములు లాక్కున్న వెంకట్రామిరెడ్డి అవసరమా
- నర్సాపూర్ సభలో సిఎం రేవంత్ విమర్శలు

మిగతా 2లో

మెదక్,మే9 జనవాహిని

బీజేపీ పదేళ్లు దేశంలో అధికారంలో ఉండి తెలంగాణకు ఏం చేసిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. తెలంగాణ అభివృద్ధికి సహకరించని బీజేపీకి లోక్‌సభ ఎన్నికల్లో ఎందుకు ఓట్లు వేయాలని నిలదీశారు. ఒక్క హామీ కూడా నెరవేర్చకుండా రాముడి పేరుతో రాజకీయాలు చేస్తోందని అన్నారు. నర్సాపూర్‌లో గురువారం కాంగ్రెస్ జనజాతర సభ జరిగింది. ఈ సభలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. దుబ్బాక ప్రజలకు బీజేపీ అభ్యర్థి రఘునందన్‌రావు ఏం చేయలేదని మండిపడ్డారు. ఆయన మీద నమ్మకంతో దుబ్బాక ఉప ఎన్నికల్లో గెలిపిస్తే ప్రజలను మోసం

# రాజ్యాంగం రద్దుకు బిజెపి కుట్ర

- ⇨ రిజర్వేషన్లను రద్దు చేసేందుకు రంగం సిద్ధం
- ⇨ అందుకే ప్రైవేట్ రంగాన్ని ప్రోత్సహిస్తున్నారు
- ⇨ కాంగ్రెస్ అందుకు వ్యతిరేకంగా పోరాడుతోంది
- ⇨ పేదలకు అండగా ఒక్కో మహిళ ఖాతాలో లక్ష జమ చేస్తాం
- ⇨ నర్సాపూర్ సభలో రాహుల్ గాంధీ ఉద్ఘాటన

మిగతా 2లో



మెదక్,మే9జనవాహిని

ఈ దేశంలో రాజ్యాంగంతోనే పేదలకు బలమైన శక్తి వచ్చిందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ అన్నారు. దేశంలో 90శాతం ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రాజ్యాధికారం దక్కటం లేదు. విద్య, ఉద్యోగాలు, ఓటు ఎరాక్కు అన్నీ మనకు రాజ్యాంగం ద్వారానే వచ్చాయి. దాంతో పాటు రిజర్వేషన్లు కూడా రద్దు చేయాలని భాజపా, ఆర్ఎస్ఎస్ కుట్ర చేస్తున్నాయని మండిపడ్డారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మెదక్ జిల్లా నర్సాపూర్‌లో నిర్వహించిన కాంగ్రెస్ జనజాతర సభలో ఆయన ప్రసంగించారు. గొప్ప మేధావులు ఏళ్ల తరబడి కృషి చేసి దేశానికి రాజ్యాంగం అందించారు. ఎంతో గొప్పదైన మన

# పార్లమెంట్‌లో కెసిఆర్ సైనికులు ఉండాలి

## అప్పుడే తెలంగాణ గళం వినిపిస్తుంది - మల్కాజిగిరి ప్రచారంలో కెటిఆర్



హైదరాబాద్,మే9 జనవాహిని

కేంద్రంలో ఉన్న సవతి తల్లిపై పోరాడాల్సి ఉంది.. నాలుగు ప్రాజెక్టులు రాష్ట్రానికి రావాలంటే బీజేపీ, కాంగ్రెస్ పార్టీలతో కాదు. ఎందుకంటే వారు ఢిల్లీ గులామ్‌లు. ఇదే గులాబీ కండువా ఎగిరితే.. పార్లమెంట్‌లో మన గొంతు వినబ డుతుంది.




కేంద్ర ప్రభు త్వాన్ని నిలదీయాలంటేకే కేసీఆర్ సైనికులు పార్లమెంట్‌లో ఉండా లని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తేల్చిచెప్పారు. మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని ఓల్డ్ అల్వాల్‌లో ఏర్పాటు చేసిన

- మిగతా 2లో పేజీలో

## పద్మవిభూషణుడు మన చిరంజీవి



2లో

- రాష్ట్రపతి చేతుల మీదుగా పురస్కారం
- అట్టహాసంగా పద్మ పురస్కారాలు
- చిరుకు పలువురు ప్రశంసలు

# రాజ్యాంగం రద్దుకు బిజెపి కుట్ర



(మొదటి పేజి (తరువాయి)

రాజ్యాంగాన్ని మారుస్తామని భాజపా నేతలు చెబుతున్నారని హెచ్చరించారు. రిజర్వేషన్లు రద్దు చేసే కుట్రలో భాగంగానే ప్రభుత్వ రంగ సంస్థలను విక్రయిస్తున్నారు. క్రమంగా అన్నింటినీ ప్రైవేటు పరం చేసి రిజర్వేషన్లు రద్దు చేయాలనేది భాజపా ఆలోచన. మోదీ పదేళ్లలో విమానాశ్రయాలు, పోర్టులు, భారీ పరిశ్రమలు విక్రయించారు. భాజపా కుట్రలను అడ్డుకునేందుకు ఇండియా కూటమి శాయశక్తులా పోరాడుతోంది. మోదీ పాలనలో కేవలం 2శాతం ఉన్న బిలియనీర్ల చేతిలోకి దేశ సంపద అంతా వెళ్తోంది. బలహీన వర్గాల్లో రాజకీయ చైతన్యం తెచ్చేందుకు మేం కృషి చేస్తున్నాం. దేశంలో పేదరికాన్ని సమూలంగా నిర్మూలించేందుకు గొప్ప పథకాన్ని రూపొందించాం. ఇండియా కూటమి అధికారంలోకి వచ్చాక.. నిరుపేదలందరితో ఒక జాబితా రూపొందిస్తాం. ప్రతి కుటుంబం నుంచి ఒక మహిళ పేరును ఎంపిక చేసుకుని వారి బ్యాంకు ఖాతాలో రూ.లక్ష డిపాజిట్ చేస్తాం. విద్య, వైద్యం తదితర కుటుంబ ఖర్చుల కోసం వారికి ప్రతి నెలా రూ.8,500 వారి ఖాతాలో జమ అవుతాయని రాహుల్ గాంధీ తెలిపారు. ఈ క్రమంలో పూర్తి ఆధిపత్యం సాధించి బీజేపీ పార్టీ నేతలు రాజ్యాంగాన్ని మార్చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. అట్టడుగు వర్గాలకు రక్షణ రాజ్యాంగమని తెలిపారు. రాజ్యాంగం రాయడం కంటే ముందు పేదలకు హక్కులు లేవని చెప్పారు. సామాన్యుల గొంతుక భారత రాజ్యాంగమని తెలిపారు. రాజ్యాంగాన్ని అంబేద్కర్ ఎంతో శ్రమించి రాశారని తెలిపారు. కాంగ్రెస్ లక్ష్యం ఒక్కటే రాజ్యాంగాన్ని రక్షించడమేనని చెప్పారు. ఖర్గే, రేవంత్, తాను రాజ్యాంగాన్ని కాపాడాటం కోసం శ్రమిస్తున్నామని తెలిపారు. ఈ ఎన్నికలు రెండు సిద్ధాంతాల మధ్య జరుగుతున్నాయని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను మోదీ ప్రైవేటీకరణ చేస్తున్నారని విమర్శించారు. దేశంలో పెట్టుబడి దారు వ్యవస్థను పెంచి పోశిస్తున్నారని చెప్పారు. 2 శాతం ఉన్న ధనవంతుల చేతిలో దేశ సంపద మొత్తం ఉందన్నారు. దేశంలో 20 మంది బడా వ్యాపారుల కోసమే మోదీ పనిచేస్తున్నారని ఆరోపించారు. రిజర్వేషన్లు మార్చడం కోసమే సర్కార్ ప్రైవేట్ సంస్థలను ప్రోత్సహిస్తుందని అన్నారు. దేశంలో బీజేపీ రాజ్యాంగాన్ని ఎత్తేయాలని చూస్తుంటే తాము 50శాతం పరిమితి ఎత్తివేయాలని చూస్తున్నామని అన్నారు. ఏ శక్తి రాజ్యాంగాన్ని మార్చలేదని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే దేశంలో కులగణన చేస్తామని తెలిపారు. ఒక చారిత్రాత్మకమైన నిర్ణయానికి తాము ప్రయత్నిస్తున్నామని తెలిపారు. దేశంలోని నిరుపేదలు ఎంత మంది ఉన్నారో వారందరి పేరు మీద జాబితా తయారు చేయబడుతుందని అన్నారు.ప్రతి కుటుంబం నుంచి ఓ మహిళను ఎంపిక చేసి ఆమెకు రూ. లక్ష డిపాజిట్ చేస్తామని తెలిపారు. దేశంలోని ప్రతి మహిళ అకౌంట్ లో రూ. 8500 జమ చేయబడతాయని తెలిపారు. చదవు కోసం ఇంటి ఖర్చుల కోసం ఈ డబ్బు ఉపయోగపడుతుందని అన్నారు. ఒక్కదెబ్బతో దేశంలోని పేదరికాన్ని తరిమేసిన వాళ్లమౌతామని తెలిపారు. మోదీ కోట్ల మంది ఉవకులను నిరుద్యోగులను చేశారని ఆరోపించారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి టీం ప్రజల కోసం పనిచేస్తుందని తెలిపారు. ఆరు గ్యారెంటీలు ఖచ్చితంగా అములు చేస్తామని చెప్పారు. పంద్రాగస్ట్ లోగా రైతు రుణమాఫీ చేస్తామని వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధును గెలిపించాలని కోరారు. 1980లో మెదక్ నుంచి ఇందిరాగాంధీ ఘన విజయం సాధించారని, ఆమె ఎంపీగా ఉన్నప్పుడే ఈ ప్రాంతం అభివృద్ధి చెందిందన్నారు. భెల్, ఇతర పరిశ్రమలు ఈ ప్రాంతానికి వచ్చాయన్నారు. గత 25 ఏళ్లుగా మెదక్ లోక్‌సభ స్థానం భారాస, భాజపా చేతిలో చిక్కి నలిగిపోయిందని వ్యాఖ్యానించారు. దుబ్బాక ప్రజలను మోసం చేసిన వ్యక్తే మళ్లీ మెదక్ భాజపా ఎంపీ అభ్యర్థిగా ఉన్నారని ఎద్దేవా చేశారు. కలెక్టర్‌గా ఉన్నప్పుడు ఈ ప్రాంత రైతులపై అక్రమ కేసులు పెట్టి హింసించిన భారాస ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని ఓడించి కేసీఆర్, హరీశ్‌రావుకు గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. నర్సాపూర్‌లో జరిగిన భారీ బహిరంగ సభలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , కాంగ్రెస్ ఇన్ చార్జి దీప దాస్ మున్సి, మంత్రులు దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ తదితరులు పాల్గొన్నారు. జనజాతర బహిరంగ సభ వేదికగా బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై ఓ రేంజ్ లో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ విరుచుకుపడ్డారు.

## సిఎం జగన్ విదేశీ పర్యటనపై విచారణ

హైదరాబాద్,మే9 ఏపీ సీఎం జగన్మోహన్ రెడ్డి లండన్ పర్యటనపై సీబీఐ షాక్ ఇచ్చింది. యూకే వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని సీబీఐ కోర్టులో జగన్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై సీబీఐ కౌంటర్ దాఖలు చేసింది. ఈ నెల17 నుంచి జూన్ 1 వరకూ యూకే వెళ్ళేందుకు అనుమతి ఇవ్వాలని జగన్ తరుపు న్యాయవాది తెలిపారు. కుటుంబంతో జెరూసలేం, లండన్, స్విట్జర్లాండ్ వెళ్లాల్సి ఉందన్నారు. లండన్‌లో కుమార్తెలు ఉండడంతో వారితో ఉండేందుకు విదేశాలకు వెళుతున్నారని జగన్ తరుపు న్యాయవాది తెలిపారు. జగన్ విదేశీ పర్యటనపై సీబీఐ అభ్యంతరం వ్యక్తం చేసింది. అక్రమాస్థుల కేసులో విచారణ జరుగుతోందని.. అనుమతి ఇవ్వొద్దని కోర్టును సీబీఐ కోరింది. ఈ దశలో విదేశీ పర్యటనలకు అనుమతి ఇవ్వొద్దని సీబీఐ తరుపు న్యాయవాది తన వాదనలు వినిపించారు. గతంలో కూడా విదేశీ పర్యటనకు సీబీఐ కోర్ట్ అనుమతించిందని తెలిపారు. ఇరు వాదనలు పూర్తయ్యాయి. ఈ కేసులో తీర్పును ఈ నెల 14 కు సీబీఐ కోర్ట్ వాయిదా వేసింది. సార్వత్రిక ఎన్నికల పోలింగ్ 13వ తేదీన ముగియనున్నాయి. ఈ నేపథ్యంలో సీఎం జగన్మోహన్‌రెడ్డి విదేశీ పర్యటన ప్రణాళిక బయటకు వచ్చింది.

## ఎన్నికల ప్రచారం ప్రాథమిక హక్కు కాదు

న్యూఢిల్లీ,మే9 మద్యం కుంభకోణంకు సంబంధించి.. మనీ ల్యాండరింగ్ కేసులో అరెస్ట్ అయిన ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్‌ను ఈడీ వ్యతిరేకించింది. ఆయన ఎన్నికల ప్రచారం చేసే హక్కు.. ప్రాథమికమైనది కాదని స్పష్టం చేసింది. అలాగే రాజ్యాంగం కల్పించిన హక్కు కాదు.. న్యాయపరమైన హక్కు కూడా కాదని ఈడీ పేర్కొంది. గురువారం సుప్రీంకోర్టులో అఫిడవిట్‌ను ఈడీ దాఖలు చేసింది.ఎన్నికల ప్రచారంలో పాల్గొనడానికి ఏ రాజకీయ నాయకుడికి మధ్యంతర బెయిల్ మంజూరు చేసిన దాఖలాలు అయితే లేవని ఈడీ తన అఫిడవిట్‌లో పేర్కొంది. ఎన్నికల ప్రచారం కోసం జ్యుడిషియల్ కస్టడీలో ఉన్న ఏ రాజకీయ నాయకుడు మధ్యంతర బెయిల్ ఇచ్చిన ఘటనలు అయితే లేవని తెలిపింది. గత మూడేళ్లలో చాలా ఎన్నికలు జరిగాయని.. అయితే అరెస్ట్ అయిన ఏ రాజకీయ నాయకుడికి మధ్యంతర బెయిల్ ఇవ్వలేదని అఫిడవిట్‌లో సోదాహరణగా వివరించింది.

## పార్లమెంట్‌లో కెసిఆర్ సైనికులు ఉండాలి

(మొదటి పేజి (తరువాయి)

యూత్ మీటింగ్‌లో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు అంటే.. ఇన్వర్టర్, జనరేటర్, క్యాండిల్ లైట్, టార్చ్ లైట్, పవర్ బ్యాంక్, ఛార్జింగ్ బల్బ్ అని కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ ఉన్నంతకాలం కరెంట్ ఉండదు. పార్లమెంట్ ఎన్నికలు రాగానే.. బీఆర్ఎస్‌కు ఎందుకు ఓటేయాలని అడుగుతున్నారు. కేసీఆర్ 2001లో టీఆర్ఎస్ పార్టీ పెట్టినప్పుడు తెలంగాణ సాధించుకోవాలంటే పార్లమెంట్‌లో మనం శాసించే పరిస్థితి ఉండాలన్నారు. 17 ఎంపీలను గెలిపించాలన్నారు. రాజశేఖర్ రెడ్డి, చంద్రబాబు కలిసి కేసీఆర్ పార్టీ తెలంగాణలో 17 సీట్లు గెలిచినా.. ఢిల్లీలో బిల్లు పాస్ కావాలంటే 272 మంది మద్దతు ఉండాలి కదా..? తెలంగాణ ఎలా తెస్తాడు అని హేళన చేశారు. కానీ 2004లో ఐదుగురు ఎంపీలు గెలిచారు. తెలంగాణ గురించి దమ్మున్న నాయకులే కొట్లాడుతారు. జూన్ 2వ తేదీ తర్వాత కేంద్ర ప్రభుత్వం హైదరాబాద్‌ను కేంద్ర పాలిత ప్రాంతం చేసి తన గుప్పిట్లో పెట్టుకోవాలని ఆలోచన చేస్తున్నది. కేంద్ర పాలిత ప్రాంతం అయితే.. హైదరాబాద్ అభివృద్ధి ఆగిపోతుంది. ఒక్క చిన్న పని కూడా చేసుకునేందుకు అవకాశం ఉండదు. మోరీ, నాలా నిర్మించాలన్నా, రోడ్డు వేయాలన్నా ఢిల్లీకి పోయి అడగాలి. కేంద్ర పాలిత ప్రాంతం ప్రతిపాదనను అడ్డుకోవాలంటే గులాంబీ జెండా పార్లమెంట్‌లో ఎగరాలి. రాగిడి లక్ష్మారెడ్డి గెలవాలని కేటీఆర్ పేర్కొన్నారు

## పద్మవిభూషణుడు మన చిరంజీవి

న్యూఢిల్లీ,మే9: మెగాస్టార్ చిరంజీవి దేశంలోని రెండో అత్యున్నత పురస్కారం పద్మ విభూషణ్ అందుకున్నారు. ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ అవార్డును చిరంజీవికి అందించారు. చిరంజీవితో పాటుగా పలువురు పద్మ అవార్డులు అందుకున్నారు. కళారంగానికి అందించిన సేవలకు గుర్తింపుగా చిరంజీవికి పద్మ విభూషణ్ పురస్కారం లభించింది. ఈ కార్యక్రమంలో చిరంజీవి సతీమణి సురేఖ, కుమారుడు రామ్ చరణ్, కోడలు ఉపాసన పాల్గొన్నారు. ఈ ఏడాది కేంద్రం ఐదుగురికి పద్మ విభూషణ్, 17 మందికి పద్మ భూషణ్, 110 మందికి పద్మ శ్రీ పురస్కారాలు ప్రకటించింది. 1978లో సినీ కెరీర్ ప్రారంభించిన చిరంజీవి స్వయం కృషితో అలుపెరగకుండా సినిమాలు చేస్తూ..ఎంతోమందికి స్ఫూర్తిగా నిలిచారు. సినిమాలే కాకుండా సామాజికంగా ఎన్నో సేవలు చేశారు. గతంలో కేంద్ర ప్రభుత్వం చిరంజీవిని పద్మభూషణ్ అవార్డుతో సత్కరించిన సంగతి తెలిసిందే. ఇక చిరు సినిమాల విషయానికి వస్తే ప్రస్తుతం ఆయన విశ్వంభర మూవీతో ప్రేక్షకులను పలకరించనున్నారు. బింబిసార ఫేమ్ వశిష్ట ఈ చిత్ర దర్శకుడు. సోషియో ఫాంటసీ నేపథ్యంలో తెరకెక్కుతుంది.

# ఎన్నికలపైనే ఆంధ్రా భవిష్యత్

విశాఖపట్టణం,మే9

ఎన్నికల్లో గాజువాక సిపిఎం అభ్యర్థి ఎం జగ్గునాయుడు, విశాఖ ఎంపీ అభ్యర్థి సత్యారెడ్డి, పశ్చిమంలో సిపిఐ అభ్యర్థి విమల, విశాఖపట్నం పార్లమెంట్ పరిధిలోని కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తేనే స్టీల్ ఎ÷-లాంట్‌కు రక్షణ, ప్రజా కార్మిక పోరాటాలకు బలం అని సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు ఉదఘటిం చారు. స్టీల్ ప్లాంట్ గేట్ బిసి చెరువు స్టీల్ ప్లాంట్ వద్ద గురువారం ఉదయం ఇండియా బ్లాక్ సిపిఎం ఆమ్ ఆద్మీ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరిగిన సభకు అయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ రోజున ఏకకాలంలో జరుగుతున్న పార్లమెంట్, శాసనసభ ఎన్నికలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తు ఆధారపడి ఉందన్నారు. ఎన్నికల్లో మూడు పక్షాలు పోటీల్లో నిలిచాయన్నారు. మొదటిది అధికారపక్షమైన



వైసిపి, మరొకటి కేంద్ర అధికార పక్షమైన బిజెపి. బిజెపితో కూడిన టిడిపి జనసేన, మూడోది ఇండియా కూటమిగా ఏర్పడిన కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం, ఆమ్ ఆద్మీ పార్టీలు ఉన్నాయన్నారు. ఇందులో ఎవరిని గెలిపించుకుంటే దేశానికి, రాష్ట్రానికి అదేవిధంగా స్టీల్ ప్లాంట్ కూడా మేలు జరుగుతుందో ప్రజల నిర్ణయించాలన్నారు. నిజానికి మూడు పార్టీలు మూడు పక్షాలు ఉన్న అందులో రెండు పక్షాలకు చెందిన వైసిపి టిడిపి జనసేన బిజెపి ఒకటే వైఖరి వీరు రాష్ట్రానికి ద్రోహం చేసేందుకే రాజకీయాలు చేస్తున్నా రన్నారు. ఈరోజు దేశానికి రాష్ట్రానికి మేలు చేసేలా స్టీల్ ప్లాంటుకు ఒక ప్రత్యేకమైన మార్గాన్ని చూపిస్తుంది కేవలం ఇండియా కూటమి మాత్రమేనని తెలిపారు. రాష్ట్ర విభజన అనంతరం టిడిపి ప్రభుత్వం ఐదేళ్ల అధికారంలో ఉన్న సమయంలో మోడీ ప్రభుత్వం స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేసేందుకు సన్నాహాలు చేస్తుంటే అడ్డుకునే ప్రయత్నాలు టిడిపి ప్రభుత్వం చేయలేదని ప్రశ్నించారు. అనంతరం మరో 5 ఏళ్ళు వైసిపి అధికారంలో ఉన్నప్పటికీ కేంద్రం స్టీల్ ఎ÷-లాంట్‌ను అమ్మేస్తామంటుంటే కార్మికులు కార్మిక సంఘాలు చేస్తున్న పోరాటాలకు ఎటువంటి మద్దతు ఇవ్వకుండా, ఎటువంటి చర్యలు చేపట్టకుండా లోపయి కారీగా బీజేపీకి వత్తాసు పలికిందన్నారు.

## మార్పు దిశగా దేశ రాజకీయాలు

విజయవాడ,మే9: దేశంలో ప్రస్తుతం జరుగుతున్న సార్వత్రిక ఎన్నికలు చాలా కీలకంగా ఉన్నాయని సీపీఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి అన్నారు. తప్పకుండా ఈసారి దేశంలో మార్పు ఖాయం.. ప్రభుత్వం మారడం తధ్యమని స్పష్టం చేశారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ..వికసిత్ భారత్ అంటే ప్రజల జీవనం వికసించాలన్నారు. కానీ అదానీ, అంబానీలు వికసిస్తే.. దేశం వృద్ధి చెందినట్లు కాదని సెటైర్ వేశారు. ఇండియా కూటమి విజయంలో తమ వంతు పాత్ర పోషిస్తామన్నారు. లౌకిక శక్తులన్నీ కలిసి కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామనే నమ్మకం ఉందన్నారు. రాజ్యంగం, ప్రజాస్వామ్యం, పౌర హక్కులు కాపాడేందుకు లౌకకి ప్రభుత్వం ఎంతో అవసరం అని చెప్పుకొచ్చారు. దేశంలో అనేక ప్రాంతాలు పరిశీలించాక.. ప్రజల్లో ఈ మార్పు వచ్చిందని గుర్తించినట్లు తెలిపారు. ప్రజాస్వామ్యం ఉంటుందా?.. లేదా?, వచ్చే పరిణామాలు తట్టుకుంటాయా?.. లేదా? అనేది ఈ ఎన్నికలు నిర్ణయిస్తాయన్నారు. రాజ్యాంగాన్ని రద్దు చేసే ప్రయత్నం దేశంలో జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో జరుగుతున్న అనేక దారుణాలపై కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదులు ఇచ్చామన్నారు.

## ఏమీ చేయని బిజెపికి ఓటెందుకు వేయాలి

(మొదటి పేజి (తరువాయి)



చేశారని అన్నారు. అలాంటి వ్యక్తి ఇప్పుడు మెదక్ నుంచి పోటీ చేస్తున్నారని అన్నారు. దుబ్బాకలో ఇచ్చిన హామీలు నెరవేర్చనందుకే రఘునందన్‌రావును మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఓడించారని అన్నారు. ఈ ఎన్నికల్లో కూడా ఆయనకు ప్రజలు గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ప్రజల భూములు లాక్కున్న వ్యక్తి వెంకట్రామిరెడ్డి బీఆర్ఎస్ తరపున ఎంపీగా పోటీలో ఉన్నారని చెప్పుకొచ్చారు. ÷ఔనిర్వాసితులను మోసం చేసిన వెంకట్రామిరెడ్డికి ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఎన్నికలు వచ్చినప్పుడల్లా బీజేపీకి రాముడు గుర్తుకొస్తాడని విమర్శించారు. దేవుడు గుడిలో ఉండాలి.. భక్తి గుండెల్లో ఉండాలని ఉద్ఘాటించారు.
పోలింగ్ బూత్‌లో ఓట్ల కోసం దేవుడి పేరును వాడుకోవద్దని హితవు పలికారు. బయ్యారం ఉక్కు పరిశ్రమ అడిగితే.. మోదీ గాడిదగుడ్డు ఇచ్చారని ఎద్దేవా చేశారు. కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ అడిగితే మోదీ గాడిదగుడ్డు ఇచ్చారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సెటైర్లు గుప్పించారు.


## నా ప్రేమ, మద్దతు పవన్‌కల్యాణ్‌కే.

### అల్లు అర్జున్ పోస్ట్



హైదరాబాద్: సినీ నటుడు, జనసేన అధినేత పవన్‌కల్యాణ్‌కు రాజకీయ మద్దతు తెలిపే వారి సంఖ్య రోజురోజుకీ పెరుగుతోంది. పిఠాపురం ప్రజలు పవన్‌ను గెలపించాలని కోరుతూ అగ్ర కథానాయకుడు చిరంజీవి వీడియో విడుదల చేసిన సంగతి తెలిసిందే. తాజాగా స్టార్ హీరో అల్లు అర్జున్‌పవన్‌కు మద్దతు తెటలిపారు. ఆయన రాజకీయ ప్రయాణం అద్భుతంగా సాగాలని ఆకాంక్షిస్తూ ఎక్స్ వేదికగా పోస్ట్‌పెట్టారు.'' పవన్‌కల్యాణ్‌గారి ఎన్నికల ప్రయాణం విజయవంతంగా సాగాలని కోరుకుంటూ హృదయ పూర్వక శు భాకాంక్షలు తెలియజేస్తున్నా. మీరు ఎంచుకున్న మార్గం, సేవ చేయాలన్న నిబద్ధత పట్ల నేను ఎంతో గర్విస్తున్నా. ఒక కుటుంబ సభ్యుడిగా నా ప్రేమ, మద్దతు ఎప్పటికీ మీకే ఉంటాయి. మీ ఆకాంక్షలు, లక్ష్యాలు నెరవేరాలని కోరుకుంటున్నా'' అని పేర్కొన్నారు.ఇటీవల జనసేన పార్టీకి మద్దతు ఇస్తున్నట్లు హీరో నాని ప్రకటించారు. 'పవన్ కల్యాణ్.. మీరు పెద్ద రాజకీయ యుద్ధాన్ని ఎదుర్కోనున్నారు. మీ సినిమా కుటుంబ సభ్యుడిగా మీరు కోరుకున్న విజయాన్ని సాధించాలని ఆశిస్తున్నా' అని పేర్కొన్నారు. చిరంజీవి వీడియోను తన ఎక్స్ వేదికగా పంచుకున్న రామ్‌చరణ్ 'భవిష్యత్ కోసం పాటుపడే నాయకుడు పవన్ కల్యాణ్‌ను గెలిపించండి' అని పోస్ట్ చేశారు.

# జిన్నారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ భారీ ఎత్తున ఇంటింటి ప్రచారం



జిన్నారం (జనవాహిని న్యూస్ ప్రతినిధి కావలి శ్రీనివాస్)ఃబీ జిన్నారం గ్రామంలో గడపగడపకు విస్తృత ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ శ్రేణులు కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు గెలుపే లక్ష్యంగా ప్రతి గడపగడపకు సంక్షేమ పథకాలు వివరిస్తూ వారి సమస్యలు తెలుసుకుంటూ భారీ ఎత్తున ప్రచారం నిర్వహించడం జరిగింది కాంగ్రెస్ పార్టీ పటాన్చెరు ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ ఆదేశాలతో ప్రచారంలో దూకుడు పెంచారు గడపగడపకు కాంగ్రెస్ సంక్షేమ పథకాల స్టిక్కర్లను అంటిస్తూ ప్రచారం వేగవంతం చేశారు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో విలేజ్ కమిటీ అధ్యక్షులు శంకరయ్య మండల యువజన అధ్యక్షులు నరేష్ ఎంపీటీసీ లావణ్య నరేష్ మహిళ నాయకురాలు శ్రీలత సీనియర్ నాయకులు పల్నాటి భాస్కర్ గోకర వెంకటేష్ గౌడ్ అశోక్ గౌడ్ పుట్టి బిక్షపతి ఎందని శ్రీనివాస్ వినోద్ సురేష్ మ్యాదరి కృష్ణ బాల్ రెడ్డి సాయికుమార్ పుట్టి మహేష్ కోటేష్ గౌడ్ మాజీ ఎంపిటిసి పుట్టి భాస్కర్ నీలం సత్యనారాయణ సాయి రెడ్డి వెంకటేష్ కృష్ణ బండి భాస్కర్ యాదగిరి ప్రశాంత్ మహేందర్ భాస్కర్ రెడ్డి బాలయ్య ఆంజనేయులు కావలి మోహన్ సాయి నితిన్ కిట్టు బబ్బులు తదితరులు పాల్గొని ప్రచారాన్ని వేగవంతం చేశారు

# చేవెళ్ల గడ్డ బీసీల అడ్డ

## చేవెళ్ల గడ్డపై టిఆర్ఎస్ జండా పక్క

జనవాహిని న్యూస్ ప్రతినిధి మే 09
మహబూబ్నగర్ జిల్లా ఉమ్మడి గండీడ్ మండలంలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభ లో స్థానిక మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మోసపూరితమైన మాటలు చెప్పి ప్రజలను మోసం చేస్తూ ఇప్పటివరకు ఎలాంటి పథకాలు ఇవ్వ క పోవడమే కాక టిఆర్ఎస్ పార్టీ ప్రవేశపెట్టిన .కళ్యాణ లక్ష్మి రైతుబంధు రైతు బీమా ఉచిత విద్యుత్తు రుణమాఫీ లాంటి విషయాలలో తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నటువంటి పార్టీ కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ 06 గ్యారెంటీ లు ఏది కూడా ప్రవేశపెట్టక ఇప్పుడు మళ్లీ ఎలక్షన్లో ప్రజలను మోసం చేయడానికి ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నారు ఈ రోజు మనం అందరం కాంగ్రెస్ నేతలకు మన ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని ఎవరు కూడా ఎన్ని మాటలు చెప్పినా వినకుండా అందరం కుటుంబ సభ్యుల వల్లే మన టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ కు మీ అమూల్యమైన ఓటు వేయాలని ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు అలాగే తెలంగాణ రాష్ట్ర మాజీ విద్యాశాఖ మంత్రి చేవెళ్ల సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బిజెపి పార్టీ కేంద్రంలో ఒక్కటేనని ఆ పార్టీలకు ఓటు వేస్తే మనమందరం మోసపోతామని ఇంతకుముందు కొండ విశ్వేశ్వర్ రెడ్డి మన పార్టీ నుండి ఎంపీగా గెలిచి తన స్వార్థం కొరకు వేరే పార్టీ కండువా కప్పుకోవడం ఎంతవరకు సమంజసం అని అలాగే రంజిత్ రెడ్డి కూడా మన పార్టీ నుంచి గెలుపొంది కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకోవడం పార్టీకి ద్రోహం చేసిన వాళ్లు వీరిద్దరూ కాబట్టి పూట పూటకు పార్టీలు మారి ఈ దొంగలకు మనం ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని కర్రు కాల్చి వాత పెట్టినట్టు ఉండాలని కాంగ్రెస్ పార్టీ బూటకపు మాటలు చెప్పి ప్రజలను మోసం చేస్తుందని అలాగే బిజెపి పార్టీ కూడా రామాలయం కట్టాము హిందువులంతా ఒక్కటై మోడీని గెలిపించాలని తప్పుడు ప్రచారం చేస్తున్నారు రామ మందిరానికి ప్రతి ఒక్క ఊరి నుండి ఇంటి నుండి అందరం తోచిన సహాయం చేసినందుకు రామాలయం కట్టించడం జరిగింది దాన్ని అణువుగా తీసుకొని ఏమి చేయలేని ప్రభుత్వం ఇప్పుడు మళ్లీ ఓట్ల కోసం వస్తుంది జాగ్రత్తగా అన్ని ఆలోచించి పార్టీ అభివృద్ధి పనులను కేసీఆర్ చేస్తున్నటువంటి అభివృద్ధిలను చూసి ప్రతి ఒక్క మహిళ అన్నలు తమ్ముళ్లు ఆలోచన చేసి యువత కూడా ప్రమాదంలో పడకూడదని కెసిఆర్ ని నమ్మితే ఎప్పుడైనా రాష్ట్రం బాగుంటుంది గుర్తు కాసాని జ్ఞానేశ్వర్ కు అందించాలని ఎవరు కూడా తప్పుడు ఆలోచనలు చేయకుండా 13 తారీకు కారు గుర్తుపై ఓటు వేసి తెలంగాణ రాష్ట్రాన్ని కాపాడాలని ముఖ్యంగా మన చేవెళ్ల గడ్డ పై 75 సంవత్సరాల తరువాత బీసీ బిడ్డకు పార్లమెంటుకు పంపించే అవకాశం దొరికిందని దీన్ని మనం స్వర్ణ అవకాశంగా భావించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

# ఊట్ల గ్రామ మాజీ సర్పంచ్ వెంకట్ రాంరెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరిక

### ౧-పార్టీలోకి ఆహ్వానించిన : కాట శ్రీనివాస్ గౌడ్



పటాన్చెరు( జన వాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్)జిన్నారం మండలం ఊట్ల గ్రామ బీఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ వెంకట్ రాంరెడ్డి, మాజీ వార్డ్ మెంబెర్ క్రిష్ణ, సీనియర్ నాయకులు శ్రీకాంత్, ప్రవీణ్ బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తూ కాంగ్రెస్ పార్టీలో పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా పార్టీ లో చేరారు. ఈ కార్యక్రమంలో డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్యామ్ రావు, ఎంపీపీ రవీందర్ గౌడ్, వైస్ ఎంపీపీ గంగు రమేష్, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్స్ శ్రీకాంత్ రెడ్డి, గడ్డం శ్రీశైలం, మండల్ ప్రెసిడెంట్ క్రిష్ణ, ఎంపీటీసీ జనాభాయి, ఉప సర్పంచ్ రవి, గంగు రాజు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ను విడి బిఆర్ఎస్ లో చేరిన నాయకులు



జనవాహిని న్యూస్ బషీరాబాద్ మండల ప్రతినిధి మే 09
బషీరాబాద్ మండలం మంతట్టి గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీని వదిలి బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది.కాంగ్రెస్ పార్టీ లో నాయకులకు, కార్యకర్తలకు విలువలేదు..కాంగ్రెస్ పార్టీ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దని అన్నారు.కాంగ్రెస్ పార్టీకి ఇన్ని సంవత్సరాలు ఎనలేని సేవ చేసినప్పటికీ సరి అయిన ప్రాధాన్యం లేకపోవడం చేత బిఆర్ఎస్ లో చేరుతున్నన్నామని బషీరాబాద్ మండలం మంతటి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. కాంగ్రెస్ నాయకులు ప్రభాకర్, రాములు, అంశపాల్, పైలెట్ రోహిత్ రెడ్డి సమక్షంలో గులాబి కండువా కప్పుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాండూరులో కష్టపడి పని చేసిన వారికి కాంగ్రెస్ పార్టీ లో స్థానం లేదని అలాంటి పార్టీలో ఉండడం ఇష్టం లేక నేడు బీఆర్ఎస్ పార్టీలో చేరామన్నారు. పైలెట్ రోహిత్ రెడ్డి గారి తో పాటు బీఆర్ఎస్ పార్టీ లో పని చేస్తామని అన్నారు. అనునిత్యం తాండూరు అభివృద్ధికి పరితపించే వారి వెంట ఉండాలనే సదుద్దేశంతో నేడు గులాబీ కండువా కప్పుకోవడం జరిగిందన్నారు.

## జిన్నారం మండలం లో జోరుగా బి ఆర్ స్ పార్టీ నాయకుల ప్రచారం



జిన్నారం మండలం (జనవాహిని న్యూస్ ప్రతినిధి కావలి శ్రీనివాస్) జిన్నారం మండలం లో జిన్నారం గ్రామంలో విస్తృతస్థాయి ప్రచార నిర్వహించిన ఎమ్మెల్యే సతీమణి యాదమ్మ జడ్పీ వైస్ చైర్మన్ ప్రభాకర్ రాష్ట్ర నాయకులు వెంకటేష్ గౌడ్ మండల కమిటీ అధ్యక్షులు రాజేష్ గ్రామ కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ మాజీ ఎంపిటిసి అంతిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఇంటింటికి ప్రచారం చేస్తూ బి ఆర్ స్ పార్టీ కారు గుర్తు కు ఓటు వేసి బి ఆర్ స్ పార్టీ అభ్యర్థి వెంకట్రాంరెడ్డి ని గెలిపించాలని తెలిపారు మరియు సోలాక్ పల్లి గ్రామంలో జిల్లా పర్షత్ వైస్ ప్రభాకర్ ఇంటింటికి ప్రచారం చేసి ఉపాధి హామీ కూలీలతో సమావేశం అయి కారు గుర్తు పైన ఓటు వేసి వెంకట్రాంరెడ్డి ని భారీ మెజారిటీ తో గెలిపించాలని అయన తెలిపారు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చింది అని తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు

# రైతులను ఇబ్బంది పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### నెల రోజులుగా కళ్ళలలో వడ్లు ఆందోళనలో



రైతులు పెద్దపల్లి:రామగిరి:(జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్).ఈరోజు రామగిరి మండలం బిజెపి నాయకులు ప్రచారంలో భాగంగా వడ్ల కల్లాలలో తిరగడం జరిగింది..ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు మోలుమూరి శ్రీనివాస్ మాట్లాడుతూ నెలరోజులు అయినా కూడా వడ్లు కళ్ళల్లో పోసి రైతులు బాధపడుతున్నా కానీ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఉన్నారు ఒకపక్క వాతావరణం అనుకూలించక అకాల వర్షాలు పడుతుంటే పంట మొత్తం తడిసి ముద్దయితే ఎలా బ్రతుకుతామని ఆవేదన వ్యక్తం చేశారు వచ్చేది రైతు ప్రభుత్వమని రైతులను ఆదుకుంటామని గతంలో రైతులకు అనేకమైన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చినంక కాంగ్రెస్ పార్టీ రైతుబంధు పెంచుదాం రైతు భరోసా పెంచడం కౌలు రైతులకు రైతుబంధు ఇస్తాం రైతులకు రెండు లక్షల రుణమాఫీ అన్నారు కనీసం ఇప్పుడు నెల రోజులు కళ్ళలలో వడ్లు ఉన్నా కూడా ఒక్క నాయకుడు కూడా వచ్చి అధికారులతోని మాట్లాడడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు యుద్ధ ప్రతిపాదక వడ్లను వెంటనే కొనుగోలు చేయాలని లేనిపక్షంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు..

ఈ కార్యక్రమంలో రామగిరి మండల అధ్యక్షులు మోలుమూరి శ్రీనివాస్, దొంతుల సురేష్, ,తోట్ల రాజు,మెరుగు శ్రీకాంత్,ఇరుగురాల సంపత్ తదితరులు పాలుగోన్నారు

## ఇంటింటి ప్రచారంలో బిఆర్ఎస్ నేతలు

### - కాసాని జ్ఞానేశ్వర్ ను గెలిపించుకోవాలని పిలుపు



జనవాహిని న్యూస్ బషీరాబాద్ మండల ప్రతినిధి మే 09ఈరోజు బషీరాబాద్ మండలం జీవన్గి గ్రామంలో మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి వర్గీయులు బిఆర్ఎస్ నేతలు చేవెళ్ల బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఇంతకు ముందున్న రంజిత్ రెడ్డి చేవెళ్ల ప్రజలకు చేసింది ఏమి లేదని అన్నారు. అలాగే కొండా విశ్వేశ్వర్ రెడ్డి కూడా ప్రజలకు చేసింది ఏమీ లేదని అన్నారు. 10 సంవత్సరాల కాలంలో ఇద్దరు ఎంపీలుగా చేసిన ఏమాత్రం అభివృద్ధి చెందలేదు. కాబట్టి ఈసారి ఆలోచించి ఓటు వేయాలని అన్నారు జ్ఞానేశ్వర్ ని గెలిపించుకుంటే బడుగు బలహీన వర్గాలు అభివృద్ధిలో ముందుకు వెళ్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పి. మునేందర్ రెడ్డి, పి. వీరారెడ్డి, ఇ. దస్తయ్య గౌడ్, జగదీష్ ముదిరాజ్,పి. రఘునాథ్ రెడ్డి, %ం%. జగదీశ్వర్, ఆర్. బసప్ప, విశ్వనాథ్ రెడ్డి, జై, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ కార్యకర్తలు



జనవాహిని న్యూస్ బషీరాబాద్ మండల ప్రతినిధి మే 09వికారాబాద్ జిల్లా తాండూర్ నియోజకవర్గం లోని బషీరాబాద్ మండల పరిధిలో జీవన్గీ గ్రామ పంచాయతీలో ఇంటింటికి తిరిగి చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డికి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ పట్లోళ్ల మహేందర్ రెడ్డి అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ తోనే ప్రజలకు మేలు జరుగుతుందన్నారు.కేంద్ర, రాష్ట్రంలో అభివృద్ధి పనులు కేవలం కాంగ్రెస్ కే సాధ్యం అవుతుంది అన్నారు. దేశం కలిసిమెలిసి ఉండాలంటే సెక్యులర్ పార్టీ అయిన కాంగ్రెస్ కు ఓటు వేసీ గెలిపించాలని కోరారు. రాజ్యాంగం తీసేస్తామన్నా బీజేపీకి బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, నర్సింలు, రాములు, కృపధనం, రామని లక్ష్మయ్య, శివకుమార్, బసంతి, గోపాల్, రాజు, జగ్గప్ప, రాజు, నర్సింలు, మొగులప్ప, బాలప్ప, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్పీ సోషల్ మీడియా కన్వీనర్ బిజెపిలో చేరిక




పెద్దపల్లి:రామగిరి:(జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్).
రామగిరి మండలంలో బిజెపి జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి ప్రచారం నిర్వహిస్తుండగా బీఎస్పీ సోషల్ మీడియా కన్వీనర్ బొంకురి అజయ్ నరేంద్ర మోడీ యొక్క దేశభక్తి పట్ల ఆకర్షితులై బిజెపిలో చేరారు..వారికి జిల్లా అధ్యక్షులు కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు..జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ యువత మొత్తం బిజెపి వైపు చూస్తుంది అని అన్నారు..ఈ కార్యక్రమంలో రామగిరి మండల అధ్యక్షులు మోలుమూరి శ్రీనివాస్, దొంతుల సురేష్,తోట్ల రాజు, ఇరుగురాల సంపత్,కొత్త కమలాకర్,ధీరజ్ కృష్ణ, తదితరులు పాలుగోన్నారు

### బిజెపి నాయకుల ఇంటింటి ప్రచారం

జనవాహిని న్యూస్ బషీరాబాద్ మండల ప్రతినిధి మే 09బషీరాబాద్ మండలంలో అనేక గ్రామాల్లో బిజెపి నాయకులు విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ మాటల నమ్మవద్దని, బిఆర్ ఎస్ ను కూడా నమ్మవద్దని అన్నారు. సంక్షేమ పథకాలు అన్ని ప్రజలకు కేంద్రం నుండి అందుతున్నాయని రాష్ట్ర ప్రభుత్వం నుండి ఏమీ అందట్లేదు అని తెలిపారు. ఈసారి కూడా ఓటు బిజెపికి వేసి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజారిటీ తో గెలిపించాలని ప్రజలను కోరారు. కాంగ్రెస్ చెప్పినా 6 గ్యారంటీలు ఇంకా అమలు కాలేదు. ఇలాంటి మోసపూరిత మాటలను ప్రజలు నమ్మరని తెలిపారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు వెంకట్ రెడ్డి, మల్లికార్జున్, శ్రీనివాస్, నవీన్, రవి కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 'ఎమ్మెల్యే టీ.ప్రకాష్ గౌడ్, సమక్షంలో బిఆర్ఎస్ లో చేరిన బీఎస్పీ రాజేంద్రనగర్ అసెంబ్లీ అధ్యక్షులు యాపచెట్టు యాదగిరి వారితో పాటు బిఆర్ఎస్ లో చేరిన పెద్దగోల్కొండ గ్రామ యువకులు...





శంషాబాద్ మే 09 లి బిఆర్ఎస్ పార్టీ పెద్దగోల్కొండ ఎంపీటీసీ గడ్డమిది యాదగిరి,శంషాబాద్ మండల బీ.ఆర్.ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు అనేగౌని శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యం లో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చేతుల మీదుగా బిఆర్ఎస్ కండువా కప్పుకుని పార్టీలో చేరడం జరిగినది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, యాపచెట్టు యాదగిరితో పాటు యువ నాయకులకు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు..బిఆర్ఎస్ పార్టీలో బీఎస్పీ పార్టీ నుండి జాయిన్ అయిన వాళ్లలో అసెంబ్లీ అధ్యక్షులు యాపచెట్టు యాదగిరి, గ్రామ యువకులు .పవన్, భాను .ప్రకాష్,సతీష్ కుమార్,శిరుకుమేందర్, చందు కార్తీక్, పెద్దగోల్కొండ గ్రామ యువకులు కార్యకర్తలు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ...బీఎస్పీ పార్టీకి పని చేసిన అనుభవం బహుజన వాదం ఎంత గొప్పదో తెలంగాణ ఉద్యమ,బిఆర్ఎస్ అధినాయకుడు కెసిఆర్ నాయకత్వంనీ బలపరచి యువకుల చేతిలో రేపటి భవిష్యత్తు చేతిలో ఉందని చెప్పుతూ పార్టీలోకి రావటం మంచి పరిణామం అందరు కలిసి చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గడ్డమిది ఈశ్వరయ్య,బీసీ సెల్ మండల ఉపాధ్యక్షుడు కుమ్మరి రమేష్, మదరమోని మధు,కొత్తగోల్ల కుమార్ యాదవ్,గ్రామ యువకులు కార్యకర్తలు పాల్గొన్నారు..



ఈనెల 13న జరగనున్న వరంగల్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రతి కుటుంబం అభివృద్ధి కోసం తెలంగాణ గలాన్ని పార్లమెంట్లో వినిపించడానికి బిఆర్ఎస్ పార్టీ నుండి పోటీ చేస్తున్న మారేపల్లి సుధీర్ కుమార్కు మద్దతుగా ఈ రోజు పాలకుర్తి నియోజకవర్గం లోని దేవరుప్పుల మండలం సీతారాంపురం గ్రామంలో ఉపాధిహామీ కూలీలను ఓట్లు అడుగుతున్న నాయకులు గ్రామంలో ప్రజల వద్దకు వెళ్లి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ ముఖ్య నాయకులు కార్యకర్తలు ఈవీఎం లోని సీరియల్ నెంబర్ 4 అని చెప్పి కారు గుర్తు కు ఓటు వేయాలని బీఆర్ఎస్ పార్టీ నిలబెట్టిన అభ్యర్థిని భారీ మెజారిటీ తో కెసిఆర్ గారికి గిఫ్ట్ ఇయాలని బిఆర్ఎస్ నాయకులు కోరారు.

# ఒక తప్పుడు కేసు పెట్టి తెలంగాణ ఉద్యమకారుడు మన్నె క్రిషాంక్ ను రేవంత్ రెడ్డి సర్కార్ ఎట్లా వేధిస్తుందో

## తెలంగాణ సమాజం గమనించాలి!



రోజుకో కోర్టు ముందుకు మన్నె క్రిశాంక్ బెయిల్ పిటిషన్ఇప్పటివరకు 6 సెషన్ కోర్టులకు బదిలీ అయిన మన్నె క్రిశాంక్ బెయిల్ పిటిషన్మొదట ఈ కేసు నాంపల్లి 4వమేజిస్ట్రేట్ విచారించాల్సి ఉండగా అతను సెలవు పై వెల్లగా ఆకేసును 6వ మేజిస్ట్రేట్ కోర్టు జడ్జికి బదిలీ చేశారు.

ఆ తర్వాత 7వ మేజిస్ట్రేట్ కోర్టు జడ్జికి..ఆ తర్వాత 21వ మేజిస్ట్రేట్ కోర్టు జడ్జికి బదిలీ చేయగాఈ రోజు ఈ కేసును 8వ మేజిస్ట్రేట్ కోర్టు జడ్జికి బదిలీ చేశారు.ఇదీ తెలంగాణలో నాలుగు నెలల ప్రజా పాలనలో జరుగుతున్న అణచివేత, హక్కుల తీరు.క్రిశాంక్ ఒక దళిత నాయకుడు ఉన్నత చదువులు, న్యాయ పరిజ్ఞానం, రాజకీయ నేపథ్యం ఉన్న క్రిశాంక్ ఎలక్షన్ కోడ్ ఉన్నాకూడా, అన్ని సాక్ష్యాలు ఉన్నా కూడా, ఇలా తప్పుడు కేసులో అరెస్ట్ చేసి ఇబ్బందులకు గురి చేస్తున్నది రేవంత్ సర్కార్ క్రిశాంక్ గత తొమ్మిది రోజులుగా కస్టడిలోనే ఉంటున్నారు. సాధారణంగా ఇటువంటి కేసుల్లో అదే రోజు లేదా మరుసటి రోజు బెయిల్ పొందే అవకాశం ఉన్న పోలీసుల తప్పుడు కేసుల వల్ల అన్యాయంగా క్రిశాంక్ జైల్లోనే గత (9)తొమ్మిది రోజులుగా ఉండవలసి వస్తుంది%ది=చా% పార్టీ లీగల్ సెల్ అడ్వకేట్స్ కళ్యాణ్ రావు, లలిత రెడ్డి, సదానంద్, వేణు, అమృతరావు, కార్తీక్ తదితరులు తెలంగాణ భవన్లో ప్రెస్ నోట్ రిలీజ్ చేస్తూ... ఇలా మాట్లాడారు



పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మన ప్రియతమ నాయకుడు ఏఐసీసీ మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ గారు మరియు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారు ఈరోజు సరూర్నగర్ స్టేడియం నిర్వహించిన జాతర సభకు భారీ ఎత్తున తరలి వెళ్లిన మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టిపిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి గారు మరియు డివిజన్ అధ్యక్షులు రాష్ట్ర నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు %చీూఖ×% నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

## అమరచింత మున్సిపాలిటీ లో బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీ లోకి చేరిన నాయకులు

### అమరచింత మున్సిపాలిటీ లో బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీ లోకి కండువా కప్పి ఆహ్వానించినమక్తల్ శాసన సభ్యులు వాకిటి శ్రీహరి




,లిటీపీసీసీ కల్లు గీత సెల్ రాష్ట్ర చైర్మెన్ కేశం నాగరాజు గౌడ్ లివిష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లో చేరిన రామ్మోహన్ శెట్టి, కమలాకర్ గౌడ్, దీన కుమార్ ,మహిపాల్, గోపి, నయర్,రాజేష్ గౌడ్, శ్రీనివాస్,రికో, సునీల్, నాగేందర్, సయ్యద్, ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి అయ్యుబ్ ఖాన్, శ్రీలన్ గౌడ్, అమరచింత పట్టణ అధ్యక్షుడు అరుణ్ కుమార్, అమరచింత మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్యామ్, రవికాంత్ తదితరులు పాల్గొన్నారు

## చేవెళ్ల బిజెపి ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి భారీ మెజార్టీతో గెలవడం ఖాయం

మహేశ్వరం నియోజకవర్గం

. మహేశ్వరం నియోజకవర్గం బడంపేట్ నగర మున్సిపల్ కార్పొరేషన్ 11 12 డివిజన్ మామిడిపల్లి గ్రామ చేవెళ్ల బిజెపి ఎంపీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి గారికి మద్దతుగా ఇంటింటి ప్రచారం కార్యక్రమం నిర్వహించిన బిజెపి బీజేవైఎం నాయకులు ఈ కార్యక్రమంలో లిక్కి విజేందర్ రెడ్డి ఇరింకి విశ్వనాథ్ గౌడ్ బరిగెల అరుణ్ గౌడ్ రఘు గౌడ్ కానుగుల విగ్నేష్ పట్నం ప్రవీణ్ మరియు నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



## లక్ష మెజారిటీతో రంజిత్ రెడ్డి గెలుపు ఖాయం

### రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కోరని బాల్ రాజ్



రాజేంద్రనగర్ మే09చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ రంజిత్ రెడ్డి లక్ష ఓట్ల మెజార్టీతో విజయం సాధించడం ఖాయమని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కోరని బాల్ రాజ్ అన్నారు.బుధవారం సర్కిల్ పరిధిలోని బుద్వేల్ దళిత బస్తీలో రాజేంద్రనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొక్క ప్రభాకర్ రెడ్డి విలేజ్ అధ్యక్షుడు కోరని శ్యామ్ పార్టీ నేతలతో కలిసి ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహిం చారు.ఈ సందర్భంగా ఓటర్లను నేరుగా కలుస్తూ చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని విన్నవించారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని అభ్యర్థించారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలని ఓటర్లను కోరారు.పదేళ్లు అధికారంలో ఉండి బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధి చేయలేక అభివృద్ధి చేస్తున్న కాంగ్రెస్ పార్టీపై నిందలు వేస్తుందని మండిపడ్డారు మతకల్లోలలతో ఓట్లు రాబట్టుకునేందుకు ప్రయత్నిస్తున్న వారికి బుద్ధి చెప్పాలని కోరారు.పదేండ్లలో యావత్ తెలంగాణను బీజేపీ మోసీ చేసిందన్నారు.నియోజకవర్గంలో ప్రతి సమస్యను పరిష్కరించి అండగా ఉంటానని తెలిపారు. రాహుల్ గాంధీ ప్రధాని కావడానికి ప్రతి ఒక్కరు అండగా నిలవాలని కోరని బాల్ రాజ్ కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ లోచేరికలు...



శంషాబాద్ మే 09 కాంగ్రెస్ పార్టీలో ఆరు గ్యారెంటీలో భాగంగా అభివృద్ధి పథకంలో ముందుకు దూసుకు వెళ్తున్న విధానాన్ని బట్టి రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని శాతం రాయికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఉప సర్పంచ్ భవాని మల్లేష్ ఇతర నాయకులు మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా చేవెళ్ల మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి మాట్లాడుతూ... పార్లమెంట్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అలాగే కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా కంటికి రెప్పలా

కాపాడుకుంటామని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో డైరీ డెవలప్మెంట్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్, ఎస్సీ సెల్ జెల్ పల్లి నరేందర్, కౌన్సిలర్

సంజయ్ యాదవ్, బద్రి నాయక్,యాదయ్య, జంగయ్య, జగదీష్, ముఖేష్,ఆర్ చందు, అగొంతు,నరేష్, శాంతి, తరుణ్, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# వాతావరణ మార్పులను తట్టుకునే మొక్కజొన్న ఉత్పత్తి,ఉత్పాదకతల్ని అధికం చేయాలి..

**అగ్రికల్చరల్ రీసెర్చ్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ టి.ఆర్ శర్మ**






రాజేంద్రనగర్,మే09 భవిష్యత్ అవసరాలకి తగ్గట్లుగా,అధునాతన టెక్నాలజీని వినియోగించుకుంటూ,వాతావరణ మార్పులని తట్టుకునే వంగడాల సహాయంతో మొక్కజొన్న ఉత్పత్తి,ఉత్పాదకతల్ని అధికం చేయాల్సిన అవసరం ఉందని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ (క్రాప్ సైన్సెస్)డాక్టర్ టి.ఆర్ శర్మ సూచించారు.గత కొన్నేళ్లుగా మొక్కజొన్న విషయంలో దేశం సాధించిన ప్రగతి అపూర్వమని ఆయన అన్నారు.ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం,భారత మొక్కజొన్న పరిశోధనా సంస్థలు సంయుక్తంగా నిర్వహిస్తున్న 67వ మొక్కజొన్న పరిశోధనా కేంద్రాల వార్షిక సదస్సులో ఆయన గురువారం ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు.మూడు రోజులపాటు జరిగే ఈ సదస్సు శుక్రవారంతో ముగియనుంది.మొక్కజొన్న ముడి పదార్థంగా ఇథనాల్ సహా అనేక ఉత్పత్తులు తయారవుతున్నాయని టి.ఆర్ శర్మ అన్నారు. తరుగుతున్న భూ,నీటి వనరులు,వాతావరణ మార్పులు,పెరుగుతున్న డిమాండ్లను దృష్టిలో పెట్టుకొని ఉత్పత్తి ఉత్పాదకతల్ని పెంపొందించడానికి శాస్త్రవేత్తలు ప్రణాళికలు రూపొందించాలన్నారు. డ్రోన్లు,శాటిలైట్లు,ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ వంటి అధునాతన టెక్నాలజీని విరివిగా ఉపయోగించాలన్నారు.పరిశోధన సంస్థలు, ప్రభుత్వ,ప్రైవేట్ పరిశ్రమలు పరస్పర సహకారం, సమన్వయంతో పనిచేయాలన్నారు.విలువల జోడింపు,మార్కెట్ అనుసంధానాలపై ప్రత్యేక ప్రణాళికలు రూపొందించుకోవాలని టి.ఆర్ శర్మ అభిప్రాయపడ్డారు.సుమారు 165 దేశాల్లో సాగు అవుతూ మొక్కజొన్న ప్రధాన ప్రపంచ పంటగా గుర్తింపు పొందిందని వర్సిటీ ఇన్చార్జి రిజిస్ట్రార్, పరిశోధనా సంచాలకులు డాక్టర్ పి.రఘురామిరెడ్డి అన్నారు.తెలంగాణలోనూ మొక్కజొన్న ప్రధాన పంట అని ఆయన అన్నారు.అయితే ప్రాంతాలవారీగా ఉత్పత్తి,ఉత్పాదకతల్లో అంతరాలు ఉన్నాయని వివరించారు.నీటి ఎద్దడి,చీడపీడలు,భూసార క్షీణత, మార్కెట్ కి సరైన అనుసంధానం లేకపోవడం వల్ల మొక్కజొన్న రైతులు సవాళ్లని ఎదుర్కొంటున్నారని, వాటిని అధిగమించడానికి సమీకృత ప్రణాళికలు రూపొందించాలన్నారు.ప్రస్తుతం బేబీ కార్న్,
స్వీట్ కార్న్ లకు ఆదరణ అధికం అవుతుందని సేంద్రియ, సహజ వ్యవసాయ విధానాల వల్ల ఈ రకాల మొక్కజొన్న సాగుకి ప్రాధాన్య ఇవ్వాలని రఘురామి రెడ్డి సూచించారు.ఈ సదస్సులో ఐసిఆర్ అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్ (ఫుడ్,పాడర్ క్రాప్స్) డాక్టర్ ఎస్.కె. ప్రధాన్,ఐసిఆర్ అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్ (సీడ్స్) డాక్టర్ డీకే. యాదవ,భారత మొక్కజొన్న పరిశోధన సంస్థ డైరెక్టర్ డాక్టర్ హెచ్ ఎస్.జాట్,నోడల్ అధికారి డాక్టర్ పి.రమేష్ కుమార్,మొక్కజొన్న పరిశోధన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎం.వి నగేష్ కుమార్, విశ్వవిద్యాలయ అధికారులు,శాస్త్రవేత్తలు,వివిధ ఐసిఆం సంస్థల సంచాలకులు, ప్రైవేట్ సంస్థలప్రతినిధులు, రైతులు,విద్యార్థుల పాల్గొన్నారు.ఈసందర్భంగా మొక్కజొన్నపంట సాగులో ప్రతిభ కనపర్చిన రైతులు,ఎపిఓల ప్రతినిధుల్ని సన్మానించారు..

## కాంగ్రెస్ పార్టీలో చేరిన యువకులు..



తుర్కయంజాల్ పురపాలక సంఘం పరిధిలోని తొర్రూర్ లోని 15 వార్డు పరిధిలోని జే ఎన్ఎన్ యు ఆర్ ఎం కాలనీకి చెందిన యువకులు స్థానిక కౌన్సిలర్ వేముల స్వాతి అమరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఎమ్మెల్యే క్యాం కార్యాలయంలో స్థానిక శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. వారికి ఎమ్మెల్యే కాండువాలు కప్పి వాటిలోకి ఆహ్వానించారు. రాజేష్, మాణిక్, రాజ్ కుమార్, లక్ష్మణ్ ,సురేష్, ప్రభు, మహేష్, గణేష్, సుమన్, చంటి, ధనరాజ్, పెంటయ్య, భరత్, అంజి ,రమేష్ తదితరులు ఉన్నారు

# ఈసారి మోదీ వస్తే ఇక ఎన్నికలు ఉండవు

- రాజ్యాంగాన్ని ఎత్తివేసిం నియంత పాలన చేస్తాడు
- సబ్బండ వర్గాలు అవస్థ పడతాయి
- కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుకు అంతా కృషి చేద్దాం
- మిర్చి యార్డులో కార్మిక, వ్యాపార సమ్మేళనంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని
- ఓటు అనే బ్రహ్మాస్త్రంతో.. రాహుల్ ను ప్రధాని చేద్దాం: రేణుకా చౌదరి
- బీఆర్ఎస్ చేసిందేమీ లేదు: రఘురాం రెడ్డి



కోటేష్ ఈ లోకసభ ఎన్నికల్లో పొరపాటున మోదీ గనక మళ్ళీ అధికారంలోకి వస్తే.. దేశంలో ఇవే చివరి ఎన్నికలు అవుతాయని, రాజ్యాంగాన్ని ఎత్తివేసి ఆయన నియంతలా వ్యవహరిస్తారని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. ఖమ్మం లోక్ సభ కాంగ్రెస్ అభ్యర్థి రామ సహాయం రఘురా%శీ% రెడ్డి భారీ మెజారిటీని కాంక్షిస్తూ.. గురువారం మిర్చి మార్కెట్ సమీప లోని ఆదిలక్ష్మి కోల్డ్ స్టోరేజ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్మిక, వ్యాపారుల ఆత్మీయ సమావేశంలో ప్రసంగించారు.
ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉందని, బీజేపీని చిత్తుచిత్తుగా ఓడించడమే పరిరక్షణ మార్గం అన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి దిక్సూచి లా ఉన్న భారత రాజ్యాంగాన్ని రద్దుచేసి, మనుధర్మ రాజ్యాంగాన్ని తీసుకొస్తారని విమర్శించారు. అందరికీ ఇళ్లు, అర్హులకు ఉద్యోగాలు, రైతులకు మూడింతల మద్దతు ధర అంటూ మోడీ అధికారంలోకి వచ్చి ఇవేమీ ఆచరణలో పెట్టలేదని తెలిపారు. ఢిల్లీలో సుదీర్ఘకాలం నిరసన తెలిపినా రైతులపై కనికరం కలగలేదని, వందలాది మంది చనిపోయారని అన్నారు. బీసీ కులగణన చేపట్టి, అన్ని వర్గాల వారికి పూర్తిస్థాయిలో రిజర్వేషన్లు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ కు వామ పక్షాలు పూర్తిస్థాయిలో మద్దతు తెలుపుతున్నాయని, రాష్ట్రంలోనే ఖమ్మం ఎంపీ స్థానం అత్యధిక మెజారిటీ సాధిస్తుందని అన్నారు.

### ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న ప్రధాని:రేణుకా చౌదరి

దేశ ప్రధాని మోదీ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని, అరాచక పాలన సాగిస్తున్నారని రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి అన్నారు. ప్రజలు చూస్తూ ఊరుకోవద్దని అన్నారు. ముస్లింలకు హిందువుల తాళిబొట్లు తీసి ఇస్తారని ప్రచారం చేస్తున్నారని, బ్రహ్మాస్త్రం అయిన మన ఓటు ద్వారా బీజేపీ ప్రభుత్వాన్ని కూల్చి వేద్దామని పిలుపునిచ్చారు. పిల్లలు ఉన్నత చదువులు చదివినా ఉద్యోగాలు దక్కట్లేదని, కనీసం సంతాన బాధ్యతలు చూడని మోదీకి మన కష్టాలు ఎలా అర్థమవుతుందని విమర్శించారు. బ్రహ్మాస్త్రం అయిన మన ఓటు ద్వారా బీజేపీ ప్రభుత్వాన్ని కూల్చివేద్దామని అన్నారు. రూ.7లక్షల కోట్ల అప్పుల భారం వేసి కేసీఆర్ పోయిండు: రఘురాం రెడ్డి
బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు చేసిందేమీ లేదని, రూ.7 లక్షల కోట్ల అప్పులు చేసి ప్రజలపై పెనుభారం వేసి పోయాడని కాంగ్రెస్ ఖమ్మం ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. పదేళ్లు అధికారంలో ఉండి ఏమీ చేయలేదని అన్నారు. తనకు ఒక్క అవకాశం ఇచ్చి గెలిపించాలని, ప్రజాసేవ చేసుకుంటానని తెలిపారు. అతనొక మహమ్మారి తీన్మార్ మల్లన్న నల్లధనం తీసుకొస్తా అని తేలేదని, రెండు కోట్ల ఉద్యోగాలని ఉన్నవి పీకాడని తీన్మార్ మల్లన్న అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ మహమ్మారిలా తయారయ్యాడని, వామపక్షాలతో కలిసి



నిలువరిద్దామని అన్నారు. కేసీఆర్, కేటీఆర్ అక్రమ కేసులతో జైలుకు పంపించారని ఆవేదన వ్యక్తం చేశారు.

### బీఆర్ఎస్ భూ స్థాపితమై%శీ%ది: పొంగులేటి ప్రసాద్ రెడ్డి

బీఆర్ఎస్ పనైపోయిందని, దానికి ఓటు వేస్తే మునిగిపోయినట్లేనని కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చిన ఫలితాలకంటే మించి ఎన్నికల్లో రావాలని, రఘురాం రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. సభాధ్యక్షులు వెలిశాల వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన
ఈ కార్యక్రమంలో తుమ్మల యుగేందర్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, సీపీఐ రాష్ట్ర నాయకులు బాగం హేమంత రావు, సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువాళ్ళ దుర్గాప్రసాద్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మానుకొండ రాధా కిషోర్, టీపీసీసీ నేత మద్ది శ్రీనివాసరెడ్డి, మద్దినేని స్వర్ణకుమారి, ముదిరెడ్డి నిరంజన్ రెడ్డి, కార్పొరేటర్ ఉపేందర్, మాజీ కౌన్సిలర్ బాలగంగాధర్ తిలక్, జానీ మియా, ఎండీ. ముస్తఫా, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# వినోద్ రావును గెలిపిస్తే ఖమ్మం అభివృద్ధి ఖాయం

- లూటీ చేసే కాంగ్రెస్ ను నమ్మవద్దు
- బస్తర్ మహారాజ్ కమలచంద్ర భంజ్ దేవ్
- బీజేపీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాంద్ర వినోద్ రావు
- కారేపల్లి లో భారీ రోడ్ షో
- గిరిజన సంప్రదాయాలతో ఆహ్వానం

ఖమ్మం
కారేపల్లి: ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ఇస్తున్న నిధులతో ఖమ్మం సర్వతోముఖాభివృద్ధి చెందాలంటే బీజేపీ అభ్యర్థి తాంద్ర వినోద్ రావు ను గెలిపించాలని, గతంలో అనేక పార్టీలకు అవకాశం ఇచ్చారని ఈ ఒక్కసారి బిజెపికి ఓటు వేయాలని పలువురు వక్తలు కోరారు. వినోద్ రావు విజయాన్ని కాంక్షిస్తూ గురువారం కారేపల్లి లో భారీ రోడ్ షో నిర్వహించారు. బీజేపీ, టీడీపీ, జనసేన, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.
, ఈ సందర్భంగా గిరిజన సాంప్రదాయాలతో మహిళలు నేతలకు స్వాగతం పలికారు. ఈ రోడ్ షో లో కాకతీయ వంశ 22 వ వారసుడు మహారాజా కమలచంద్ర భంజ్ దేవ్ కాకతీయ మాట్లాడారు. భారతదేశంలో అన్ని ప్రాంతాలు బాగుండాలని గట్టిగా భావించే మోడీ ఆధ్వర్యంలో సబ్ క సాత్ సబ్ కా వికాస్ జరుగుతున్నదని చెప్పారు. అందుకు పెద్ద ఉదాహరణగా కరోనా సమయంలో రాజకీయ పార్టీలకు అతీతంగా ఉచితంగా కరోనా నివారణ వ్యాక్సిన్ పంపిణీని ఆయన ప్రస్తావించారు. బిజెపి ప్రభుత్వం మహిళా సంక్షేమ కోసం పెద్దపీట వేస్తోందని, అందులో భాగంగా కట్టెల పొయ్యి మీద వంట చేయకుండా ఉజ్వల స్కీం కింద గ్యాస్ కనెక్షన్లు, రాజకీయ భాగస్వామ్యంలో భాగంగా 33 శాతం రిజర్వేషన్, స్వచ్ఛ భారత్ కింద మరుగుదొడ్లు కట్టించారని అన్నారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద అర్హులైన పేదలందరికీ ఇళ్లు అందజేయడం జరుగుతుందన్నారు. సురక్షిత నీరు పై ప్రత్యేక శ్రద్ధ వహించి ఇంటింటికి మంచి నీరు అందజేయడం జరుగుతుందన్నారు. రైతుల ఇబ్బందులు మోడీ గారికి తెలుసని ఒక్క బటన్ నొక్కి రైతులందరికీ రుణాలు అందజేశారని తెలిపారు. నాలుగు రోజుల నుంచి ఇక్కడ ప్రచారంలో



తిరుగుతున్న నా మిత్రుడు వినోద రావుకు ప్రజల నుంచి లభించిన స్పందన అపూర్వమన్నారు. కాంగ్రెస్ పార్టీ లూటీ చేసే పార్టీ అని, దాన్ని నమ్మవద్దని హితవు పలికారు. వినోద్ రావుకు ఓటు వేస్తే మోడీ కి ఓటు వేసి నట్లేనని, ఆయనను ఆశీర్వదించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.బీజేపీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాంద్ర వినోద్ రావు మాట్లాడుతూ... తనకు వేసే ఓటు అభివృద్ధికి, న్యాయానికి, ధర్మానికి వేసే ఓటు చెప్పారు. పదేళ్ల నుంచి సామాజిక సేవ చేస్తున్న తాను మోడీ స్ఫూర్తితో రాజకీయాలకు వచ్చానని అన్నారు. సొంత గడ్డను అభివృద్ధి చేసి ఈ గడ్డ రుణం తీసుకోవాలన్న సంకల్పంతో పోటీ చేస్తున్నట్లు తెలిపారు.ప్రజలందరం ప్రశాంతంగా ఉన్నామంటే దేశ సురక్షిత, భద్రత కోసం మోడీ తీసుకున్న కృషి వల్లేనని చెప్పారు. అయోధ్య రామ జన్మభూమిలో భవ్యమైన రామ మందిర నిర్మాణంతో 500 ఏళ్ల హిందువుల కల సాకారమైందన్నారు. దేశం అభివృద్ధి పథంలో వెళ్తుంటేపదేళ్లలో ఖమ్మం ఏమైనా అభివృద్ధి జరిగిందా అని ప్రశ్నించారు. ప్రతి ఒక్కరికి ప్రభుత్వ వైద్యం ముఖ్యమని చెబుతూ ఈ ప్రాంతంలో ఏమైనా పెద్ద ఆసుపత్రులు ఉన్నాయా, ప్రతి చిన్న వైద్యం కోసం ఇక్కడ నుంచి పట్టణానికి వెళ్లాల్సిన దుస్థితి ఎందుకు అని ప్రశ్నించారు. మోడీ సైనికుడిలా పనిచేసి ఢిల్లీ నుంచి నిధులు తీసుకొస్తానని తెలిపారు. కాంగ్రెస్ గెలిస్తే వారి కుటుంబ సంక్షేమ కోసం పనిచేస్తుందన్నారు. కాంగ్రెస్ లో కుటుంబ పాలన ఉంటుందనీ, ఒక మంత్రి వియ్యంకుడికి టికెట్ ఇచ్చారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి







నాయకులు కృష్ణ రాథోడ్, శ్యామ్ రాథోడ్, డాక్టర్ శీలం పాపరావు, కోటేశ్వరరావు వీరన్న రామారావు, ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి మాచర్ల క్రాంతి, టిడిపి, ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

## సంపాదకీయం

# మోడీని వెన్నాడుతున్న కాంగ్రెస్ భయం !

ప్రధాని మోడీ ప్రచారం ఇప్పుడంతా కాంగ్రెస్‌ను విమర్శించడానికే సరిపోయింది. కేవలం కాంగ్రెస్ బూచిని చూపి బిజెపికి ఓటేయాలని ఆయన ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రచారంలో స్పష్టం చేశారు. మరోవైపు ప్రధాని మోడీలో ఎక్కడో ఒకచోట కాంగ్రెస భయం వెన్నాడుతున్నట్లుగా కనిపించింది. ఆయన ప్రచారంలో గాంభీర్యత, ఆత్మవిశ్వాసం కానరావడంలేదు. పదేళ్లుగా దేశాన్ని గాడిన పెట్టినట్లు పలు సందర్భాల్లో ప్రకటించారు. 20కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేసినట్లుగా చెప్పుకున్నారు. రక్షణ రంగంలో స్వావలంబన సాధించామని చెప్పుకున్నారు. దేశం ఐదో ఆర్థిక శక్తిగా ఎదిగిందన్నారు. ప్రపంచ దేశాల్లో భారత్ తలెత్తుకునేలా చేశామని అన్నారు. ఇలా అనేక విషయాలు చెబుతూనే కాంగ్రెస్ వస్తే..అంటూ పేలవ ప్రసంగాలు చేస్తున్నారు. ఇన్ని చేసినా ప్రజలు మోడీని నమ్మడం లేదా అన్న అనుమానాలు కలుగు తున్నాయి. అందుకే ఆయన విపక్షాలను, కాంగ్రెస్‌ను లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేయడం ద్వారా ప్రచారం కొనసాగించారు. కాంగ్రెస్ వస్తే జరిగే అనర్థాలను ప్రకటించారే తప్ప..తన పదేళ్ల పాలనా కాలంలో గట్టిగా ఇలా సాధించామని చెప్పలేకపోయారు. దీనిని బట్టి మోడీలో ఆత్మవిశ్వాసం దెబ్బతిన్నదా అన్న అనుమానాలు కలుగుతున్నాయి. ప్రసంగం కూడా చప్పగా సాగింది. ప్రజల్లో ఉత్తేజం కలగడం లేదు. ఇప్పటికే మూడుదశల్లో ఎన్నికలు పూర్తయ్యాయి. నాలుగోదశ మే 13న జరుగనుంది. అందులో ఉభయ తెలుగు రాష్ట్రాలు ఉన్నాయి. ఈ రెండు రాష్ట్రాల్లో బిజెపికి చెప్పుకోదగ్గ బలం లేదు. గత పదేళ్లలో ఈ రాష్ట్రాలకు పెద్దగా ఒరిగిందేమీ లేదు. ఈ క్రమంలో దేశ సార్వత్రిక ఎన్నికల సమరంలో గెలిచేదెవరన్న ప్రశ్న ఉదయిస్తోంది. గతంలో 2004లో బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ ఎన్నికల ముందు భారత్ వెలిగిపోతోందన్న నినాదం ఎత్తుకుంది. ఎన్నికల తరవాత కాంగ్రెస్ వెలిగింది. పదేళ్లు అధికారంలో కొనసాగింది. ఇప్పుడు పదేళ్లు మోడీ అధికారంలో ఉన్నారు. కేవలం మోడీ నేతృత్వంలోని బిజెపి మాత్రమే అధికారంలో ఉంది. పదేళ్లుగా మోడీ ఎంత చెబితే అంత. ఏది నిర్ణయిస్తే అదే శాసనం. ఏ నిర్ణయాల్లోనూ చర్చలు లేవు. పార్లమెంటులో అయితే అస్సలు చర్చ లేదు. ఈ క్రమంలో మోడీ ముందే కాంగ్రెస్‌కు అధికారం వస్తుందని వాసన పసిగట్టారా అన్న అనుమానాలు కలుగుతున్నాయి. ఆయన చేస్తున్న ప్రసంగాల తీరు దీనిని బలపరుస్తోంది. అందుకే కేంద్రంలో అధికారం చేపట్టేదెవరు.. అన్న చర్చ సాగుతోంది. మళ్లీ మోడీ వస్తాడన్న ధీమా ప్రజల్లో కూడా కానరావడం లేదు. ఇప్పటికే మూడు విడతల్లో సగానికి పైగా లోక్‌సభ స్థానాల్లో ఎన్నికలు పూర్తయ్యాయి. మొదటి మూడు విడతల్లో ఎవరిది అధిపత్యం అనేదానిపైనా ఇప్పుడు తీవ్ర చర్చ జరుగుతోంది. మొదటి మూడు విడతల్లో పోలింగ్ తక్కువ నమోదైంది. బీజేపీకి ఈ మూడు విడతల్లో ఎదురుదెబ్బ తగిలిందని ఇండియా కూటమి బలంగా విశ్వసిస్తోంది. ఎన్డీయే బలం గతంకంటే పెరిగింది.. ఇండియా కూటమికి గతంలో వచ్చిన సీట్లు రావంటూ బీజేపీ చెప్పుకుంటోంది. ఈ క్రమంలో మొదటి మూడు విడతల్లో ఎవరిది అధిపత్యం అనే విషయంలో భిన్నమైన అభిప్రాయాలను రాజకీయ విశ్లేషకులు వ్యక్తం చేస్తున్నారు. వాస్తవానికి ఇండియా కూటమి అధికారంలోకి రావాలంటే ఈ మూడు విడతల్లో జరిగిన ఎన్నికల్లో ఎక్కువ స్థానాలు గెలుచుకోగలిగితేనే కేంద్రంలో అధికారంలోకి వచ్చే అవకాశం ఉంటుందని, రానున్న నాలుగు విడతల ఎన్నికల్లో ఒక్క తెలంగాణ మినహా మిగతా చోట్ల ఇండియా కూటమికి ఎక్కువ మొత్తంలో సీట్లు గెలిచే అవకాశం లేనట్లు తెలుస్తోంది. మొదటి మూడు విడతల్లోనే కర్ణాటక, తమిళనాడు, కేరళలోని అన్ని స్థానాల్లో ఎన్నికలు పూర్తయ్యాయి. ఈ మూడు రాష్ట్రాల్లో కలిపి 87 స్థానాలు ఉన్నాయి. గత ఎన్నికల్లో తమిళనాడు, కేరళలో ఇండియా కూటమి పక్షాలు ఎక్కువ సీట్లు గెలవగా.. ఎన్డీయే కూటమి
కర్ణాటకలో మాత్రమే ప్రభావం చూపించింది. ప్రస్తుతం కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండటంతో ఈ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ మధ్య హోరాహోరీ పోరు జరిగినట్లు తెలుస్తోంది. కర్ణాటక, తమిళనాడు, కేరళ లోని మొత్తం స్థానాలతో పాటు మహారాష్ట్రలో 48 స్థానాలకు గానూ 24 స్థానాలకు మూడు విడతల్లో ఎన్నికలు పూర్తయ్యాయి. 112 స్థానాల్లో ఇండియా కూటమి కనీసం వంద స్థానాలకుపైగా గెలుచుకో గలుగుతుందని అంచనా వేస్తున్నారు. కేరళ, తమిళనాడులో కలిపి 59 స్థానాల్లో క్లీన్ స్వీప్ చేసే అవకాశం ఉందని హస్తం పార్టీ అంచనా వేస్తోంది. మూడు విడతల్లో కలిపి దాదాపు 150 సీట్లు సాధిస్తామని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. అదే జరిగితే ఇండియా కూటమి మరో నాలుగు విడతల్లో జరగనున్న 260 స్థానాల్లో 100 నుంచి 120 స్థానాలు గెలుచుకుంటే అధికారంలోకి రావొచ్చని అంచనా వేస్తున్నారు. ఈ క్రమంలో ప్రధాని మరో నాలుగు విడతల్లో ఎక్కువ సీట్లు సంపాదించాలని భావిస్తున్నారు. అందుకే కాంగ్రెస్‌పై ప్రత్యక్ష దాడికి దిగారు. దానిని వంశపారంపర్య పార్టీగా, దేశంలో అన్ని అవలక్షణాలకు కారణంగా చెబుతూ ప్రజలను హెచ్చరిస్తున్నారు. అయోధ్యలో రామమందిరం తీర్పును తిరగతోడుతారంటూ హెచ్చరిస్తున్నారు. ముస్లిం రిజర్వేషన్లు వస్తాయని కూడా హెచ్చరిస్తున్నారు. ఎందుకంటే మొదటి మూడు విడతల్లో జరిగిన ఎన్నికల్లో కర్ణాటక, కేరళ, తమిళనాడులో ఇండియా కూటమి ఎక్కువ సీట్లు గెలిచే అవకాశం ఉంది. అదే సమయంలో గుజరాత్, రాజస్థాన్, ఛత్తీస్‌ఘడ్, మధ్యప్రదేశ్, అస్సాం, ఉత్తరాఖండ్, యూపీలో బీజేపీ బలంగా ఉంది. ఈ రాష్ట్రాల్లో 127 స్థానాలు ఉన్నాయి. వీటిలో వందకు పైగా గెలుస్తామని ఎన్డీయే నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. అలాగే తమిళనాడులో ఎన్డీయే కూటమి 5 నుంచి 10 సీట్లు సాధిస్తుందని, కర్ణాటకలో 15కు పైగా సీట్లు వస్తాయని అంచనా వేస్తోంది.

# సోషల్ మీడియా ప్రచారంతో కళ్లకు గంతలు !

## అద్భుతాలు జోడించి అవాస్తవాల ప్రచారం -అప్పులు..నిరుద్యోగం..ధరలపై కానరాని చర్చ

న్యూఢిల్లీ,మే9 దేశవ్యాప్తంగా ఎన్నికలు జరుగుతున్న వేళ ప్రజలు ఏ పార్టీకి ఓటేస్తారన్నది ..ఎవరిని గెలిపిస్తారన్నది జూన్ 4న ఫలితాలతో తేలనుంది. కేంద్రంలో అధికారంలో ఉన్నది బిజెపి మాత్రమే. మోడీ ప్రభుత్వం మరోమారు అధికారం కోసం గట్టి ప్రయత్నాల్లో ఉంది. ఈ క్రమంలో ప్రధాని మోడీ ఛరిష్మా.. సోషల్ మీడియా ప్రచారాలను ఉధృతం చేస్తోంది. దేశంలో మోడీని అవతారపురుషుడిగా కీర్తిస్తూ..గత పాలకులంతా పాపులుగా చిత్రీకరిస్తూ..బిజెపి సోషల్ మీడియా కోడై కూస్తోంది. సోషల్ మీడియాలో నిత్యం ప్రధాని నరేంద్ర మోడీ గురించి గొప్పలు బహుళ ప్రచారంలో ఉన్నాయి. ఆయన తుమ్మినా దగ్గినా అదో విజయంగా ప్రచారం సాగుతోంది. ఆయన అనేక విజయాలు సాధించినట్లు చెబుతున్నారు. మోడీ వచ్చిన తరవాత దేశం దశదిశ మారిందన్న ప్రచారం విపరీతంగా ఉంటోంది. అలాగే ఆయన మాత్రమే ఈ దేశాన్ని ఉద్ధరించాడన్న ప్రచారం జోరుగా సాగుతోంది. భారత్ కోసం పుట్టిన వరపుత్రుడని ప్రచారం చేస్తున్నారు. ఏ దేశం వెళ్లినా..ఏ దేశాధినేతతో మాట్లాడినా.. ఏదైనా శంకుస్థాపన చేసినా..ఏ ప్రారంభోత్సవం చేసినా ఆహా ఓహో అంటూ పుంఖానుపుఖాలుగా ప్రచారాలు వస్తున్నాయి. ప్రతి ఎన్నికల్లోనూ ఇది మరింత శృతి మించి సాగుతోంది. ఇప్పుడు సార్వత్రిక ఎన్నికల్లోనూ ఇదే ధోరణిలో ఉంటోంది. నిజానికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశాన్ని అప్పులకుప్పగా మార్చేసింది. గడిచిన 9 ఏండ్లలో ఏటా సగటున రూ.10 లక్షల కోట్ల అప్పులు చేసింది. ఫలితంగా 68 ఏండ్ల స్వతంత్ర భారతదేశంలో తీసుకొన్న అప్పుల కన్నా 9 ఏండ్ల మోదీ పాలనలో తీసుకొన్న అప్పులే ఎక్కువయ్యాయి. ఎడాపెడా అప్పులు చేసిన ఘనత నరేంద్ర మోదీదేనన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్‌పై పన్నులు, సెస్సుల రూపంలో ప్రజల ముక్కు పిండి వసూలు చేస్తున్నారు. ఎంతసేపు ఆదానీ అంబానీలకు దోచిపెట్టడం, వారిని మరింత సంపన్నులగా తీర్చిదిద్దే పనులు చేపట్టడం మినహా చేస్తున్న ఘనకార్యాలు ఏవీ లేవు. దేశవ్యాప్తంగా బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు సహా 18 మెగా ప్రాజెక్టుల నిర్మాణానికి రూ.5 లక్షల కోట్ల అంచనా ఖర్చుతో పునాదిరాళ్లు తమ పేర్లతో వేసుకొన్నారు. వాటికి పెట్టుకొన్న గడువు కూడా తీరిపోయింది. ఒక్క తట్టెడు మట్టితీసిన పని కూడా జరగ లేదు. రూ.80 లక్షల కోట్ల అప్పుల సంగతి దేవుడెరుగు.. ఏటా రూ.3 లక్షల కోట్లు పెట్రో బాదుడుతోనే వసూలు చేస్తున్నారు. ఇవన్నీ ఏమయ్యాయంటే.. రాష్ట్రాలు వ్యాట్ తగ్గించాలని సుద్దులు చెబుతారు. దారుణంగా అప్పులు చేస్తున్న తీరు ఒక వైపు అయితే... జిఎస్టీ పేరుతో వసూళ్లు చేస్తున్న పన్నులు



మరోవైపు గుట్టలుగా పెరుగుతున్నా సామాన్యలకు ఉపశమనం కలిగించే పని ఒక్కటంటే ఒక్కటి కూడా చేయడం లేదు. ఇలా వచ్చిన డబ్బును ఏం చేస్తున్నారని అడిగితే..గత ప్రభుత్వాలు చేసిన అప్పులను తీర్చేస్తున్నామంటూ సామాజిక మాధ్యమాల్లో పుంఖానుపుంఖాలుగా ప్రాచరం చేస్తున్నారు. అభివృద్ధికి ఖర్చు చేస్తున్నామని, మౌళిక వసతులు పెంచామని చర్చల్లో ప్రకటిస్తున్నారు. ఇకపోతే సోషల్ మీడియా ప్రచారంలో బిజెపి నేతలు ఆరితేరారు. మోదీ ప్రభుత్వం చేసిన 80 లక్షల కోట్ల అప్పుతో చేసిన ఘనకార్యాలేంటో బీజేపీ నేతలు చెప్పగలరా అంటే సమాధానం రాదు. ఇంతకీ ఏం జరిగిందో ఎక్కడా చర్చ జరగదు. బ్రహ్మాండంగా దేశాన్ని నడిపిస్తే దానినీ పార్లమెంటులో చర్చించరు. రైతుల కోసం అంటూ ప్రవేశ పెట్టిన సాగు చట్టాలపై నా చర్చించరు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని చెప్పి రైతలను వంచించినా చర్చించరు. జిఎస్టీ పేరుతో పన్నలు బాదుడుపైనా చర్చించడం లేదు. నిజానికి మోడీ అధికారంలోకి వచ్చాక పార్లమెంటులో చర్చ అన్నది పక్కకు పోయింది. ఏ అంశమైనా సోషల్ మీడియా ప్రచారం తప్ప చట్టసభల్లో చర్చించడం లేదు. లక్షన్నర కోట్లకు పైగా జిఎస్టీ వసూళ్లు అమోఘం అంటున్నారు. నిజానికి అంతగా ముక్కుపిండి వసూలు చేస్తున్న తీరుపై చర్చించరు. జిఎస్టీతో ప్రజలు ఏ విదంగా పీల్చిపిప్పిచేయబడుతున్నారో చెప్పడం లేదు. చివరకు మనం పైసాపైసా కూడబెట్టుకుని చెమటోడ్చి సంపాదించిన డబ్బులతో హెల్త్ ఇన్సూరెన్స్, జీవిత బీమా చేయించుకున్నా..జిఎస్టీ పేరుతో బాదేస్తున్నారు. దీనిపై చర్చించడం లేదు. ఇకపోతే సామాన్యల సొంతింటి కల నెరవేరడం లేదు. నిర్మాణరంగం కుదేలయ్యింది. వ్యవసాయరంగం కుదేలయ్యింది. ఆర్థికరంగం అంతకుమించి కుదేలయ్యింది. అయినా అదీ చర్చించడం లేదు. ప్రచారంలో ఈ అంశాలకు చోటు లేదు. ఉద్యోగ ఉపాధి రంగాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. వీటిపైనా సోషల్ మీడయాలో ప్రచారం జరగదు. ఎడాపెడా పెట్రో ధరలు పెంచుతూ పోతున్నా.. దాని వల్ల కలుగుతున్న విపరిణామాలను చర్చించరు. గ్యాస్ ధరలు సామాన్యులకు భారంగా మారినా చర్చ చేయరు. అభూత కల్పనలను జోడించి చేస్తున్న చర్చల వల్ల బిజెపిని, మోడీ అతిగా చూపిస్తూ భారత్ బ్రహ్మాండం అంటూ చూపుతున్నారు. ఇంతకన్నా దౌర్భాగ్యం మరోటి ఉండదు. తిండిపెట్టి, దేశయువతకు ఉద్యోగ,ఉపాధి కల్పించి, రైతులకు గిట్టుబాటు ధరలు దక్కేలా వ్యవసాయాన్ని చేసే ఆలోచన ఏదీ మోడీ బృందానికి లేదు. ప్రస్తుతం పెంచిన పన్నులతో వచ్చిన డబ్బును గత పాలకులు చేసిన అప్పులు తీర్చేందుకు వాడుతున్నా మంటూ పచ్చి అబద్దాలు ప్రచారం చేస్తున్నది. ఈ నకిలీ వార్తలను దేశవ్యాప్తంగా గ్రామగ్రామానికి చేరేలా బీజేపీ ప్రచారం ముమ్మరం చేసింది. ప్రధానిగా నరేంద్రమోదీ 2014లో అధికారంలోకి రాకముందు కేంద్రం చేసిన మొత్తం అప్పు రూ.55.87 లక్షల కోట్లు. ఈ లెక్కన ప్రతి నెల మోదీ ప్రభుత్వం తీసుకొన్న సగటు రుణం రూ.83,341 కోట్లు. 2014లో కేంద్రానికి వచ్చిన ఆదాయంలో పెట్రోల్, డీజిల్‌పై వచ్చిన పన్నుల వాటా 5.4 శాతంగా ఉండగా, 2020-21 నాటికి అది 12.2 శాతానికి పెరింగింది. నేడు ఒక్క వంటగ్యాస్ సిలిండర్‌కు పెడుతున్న ఖర్చుతో మోదీ మొదటిసారి ప్రధాని అయినప్పుడు రెండు సిలిండర్లు వచ్చేవి. చమురు ధరల పెంపుతో కేంద్రం ఏటా రూ.3 లక్షల కోట్లను ప్రజల ముక్కుపిండి వసూలు చేస్తున్నారు.

# పెరుగుతున్న ఎండలతో తగ్గుతున్న ఆసక్తి

- ఓటేసేందుకు ముందుకు రాని జనం
- గత మూడు పర్యాయాల్లో తగ్గిన ఓటింగ్ శాతం
- హోరాహోరీగా ప్రచారం చేస్తున్నా కానరాని ఉత్సాహం

న్యూఢిల్లీ,మే9 దేశంలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా జరగబోయే ఈ ఎన్నికల్లో అధికార ఎన్‌డిఎ, కాంగ్రెస్ నేతృత్వంలోని 'ఇండియా' కూటమి హోరాహోరీగా పోరాడుతున్నాయి. గెలుపు తమదంటే
తమదని రెండు వర్గాలు గట్టిగా చెబుతున్నాయి. అందుకు తగ్గట్లుగానే ఎండలను సైతం లెక్కచేయకుండా ప్రచారం జోరు సాగిస్తున్నాయి. అయితే ప్రజల్లో మాత్రం ఎన్నికల పట్ల నిరాసక్తత కనిపిస్తోంది. ఎవరికి ఓటేస్తే ఏమిటన్న భావన వస్తోంది. గత మూడు పర్యాయాలు జరిగిన పోలింగ్ సరళి చూస్తే ఓటింగ్ శాతం తగ్గిందని చెప్పవచ్చు. తగ్గిన ఓటింగ్ అంటే ఓటర్లలో ఉదాసీనత కనిపిస్తున్నదని, ఇది ప్రభుత్వ వ్యతిరేక ఓటు అని కాంగ్రెస్ చెబుతుండగా ఎండల కారణంగానే ఓటింగ్ శాతం తగ్గింది తప్ప మరొక కారణం కాదని ఎన్‌డిఎ వర్గాలు చెబుతున్నాయి. ఓటింగ్‌లో ఎందరు పాల్గొన్నా అదంతా తమకు అనుకూల ఓటని ఎన్‌డిఎ వర్గాలు చెబుతున్నాయి. 1952 నుంచి ఎన్నికల ఓట్ల శాతం, వివిధ పార్టీల గెలుపోటములను విశ్లేషిస్తే తక్కువ లేదా ఎక్కువ ఓట్లు పడితే అధికార లేదా విపక్షానికి విజయం తథ్యమనే విధంగా ఫలితాలు కనిపించడం లేదు. ఎన్నికల సెఫాలజిస్టులు మాత్రం తగ్గిన ఓటింగ్ శాతం అధికార పార్టీలకు వ్యతిరేకంగా మారే అవకాశాలే ఎక్కువని చెబుతున్నారు. దీనితో ప్రధానంగా పోటీ పడే రెండు ప్రధాన కూటముల్లో తక్కువ ఓటింగ్ భయాం దోళనలు నెలకొన్నాయి. అయినా రెండు కూటములు తమదే విజయమంటూ మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తున్నాయి. దీనిపై వాదోపవాదాలు ఎలా వున్నా 50 డిగ్రీలకు పైగా వాతావరణం పెరిగితే ప్రజలు బయటికి వచ్చి క్యూలో నిలబడే అవకాశాలు తక్కువగా ఉంటాయి. ప్రస్తుతం ఓటింగ్ సమయం ఉదయం 7 గం. నుంచి సాయంత్రం 5 గం. దాకా ఉంది. ఉదయం 8 దాటితే ఎండలు ప్రజలను వణికిస్తున్నాయి. దీనికి తోడు వడగాడ్పులు




అనేక మంది ప్రాణాలను బలి తీసుకుంటున్నాయి. మరోవైపు కరంటు కోతలు ఎన్నికల పక్రియకు ఆటంకం కల్పించే అవకాశాలు ఉన్నాయి. ఇలాంటి ప్రతికూల పరిస్థితుల్లో ఎన్నికలు జరిపి ఇప్పుడు ఓటింగ్ శాతం తగ్గిందనో, పెరిగిందనో చర్చించడం సరైనది కాదని రాజకీయ పండితులు అంటున్నారు. తెలంగాణలో ఎన్నికల సంఘం కాస్త జాగ్రత్త పడి పోలింగ్ సమయాన్ని 6 గంటల దాకా పొడిగించమని అడగడం, కేంద్ర ఎన్నికల సంఘం అంగీకరించడం జరిగింది. నిజానికి దేశవ్యాప్తంగా సాయంత్రి 7 గంటల వరకు ఓటింగ్ పొడిస్తేనే మంచిది.

ఇకపోతే ఓటింగ్ శాతం తగ్గడానికి మండే ఎండలే కారణమని ఎన్నికల సంఘం వర్గాలు కూడా చెబుతున్నాయి. మొదటి రెండు దశల ఎన్నికల్లో ఎండలు 44 డిగ్రీల ఫారెన్ హీట్‌కు పరిమితమైతే మే నెలలో ఇంకా ఎండలు విజృంభించే అవకాశముంది. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం ఎండలు మే నెలలో 50 డిగ్రీలకు చేరినా ఆశ్చర్యం లేదని చెబుతున్నది. మండే ఎండలు, వీచే వడగాడ్పులు ప్రజలను ఇంటికే నిర్బంధం చేస్తున్నాయి. అలాంటి పరిస్థితిలో మునుముందు జరుగబోయే ఎన్నికల్లో ఓటింగ్ శాతం ఇంకా పడిపోయే అవకాశాలున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో తగ్గిన ఓటింగ్ శాతం ఎవరికి లాభిస్తుందనేది తీవ్ర చర్చనీయాంశమైంది. దీనిపై గతంలో ఎన్నికల ఫలితాలు, సెఫాలజిస్టుల అంచనాలపై చర్చలు సాగుతున్నాయి. అయితే ఖచ్చితంగా ఓటింగ్ తక్కువైతే, ఎక్కువైతే అధికార పక్షానికి, విపక్షానికి లాభం జరుగుతుందనే శాస్త్రీయ అంచనాలు అయితే లేవు. ఎవరికి అనుకూలంగా వారు ఓటర్ టర్నవుట్‌ను మలుచుకుని జోస్యాలు చెబుతున్నారు.దేశంలో ఇప్పటిదాకా మూడు దఫాలుగా జరిగిన సార్వత్రిక లోక్‌సభ ఎన్నికల్లో ఓటింగ్ శాతం గతంతో పోలిస్తే తక్కువగా నమోదు కావడం రాజకీయంగా చర్చనీ యాంశమైంది. 2019 ఎన్నికలతో పోలిస్తే ముగిసిన 189 లోక్‌సభ నియోజ కవర్గాల్లో పోలైన ఓట్ల శాతం 3 నుంచి 4 శాతం దాకా తగ్గింది. తొలి విడతలో 101 నియోజక వర్గాలకు పోలింగ్ జరిగితే ప్రస్తుత ఎన్నికల్లో 66.14 శాతం ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకున్నారని కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. 2019లో ఇవే నియోజకవర్గాల్లో జరిగిన ఎన్నికల్లో 70 శాతం దాకా ఓటర్లు ఓట్లు వేశారు. రెండో దశలో కూడా ఇదే ఓటింగ్ తీరు కనిపించింది. ఇటీవల ముగిసిన రెండో దశలో 88 నియోజకవర్గాలకు ఎన్నికలు జరిగితే ప్రస్తుతం 66.71 శాతం ఓటర్లు ఓట్లు వేస్తే గడిచిన ఎన్నికల్లో ఓటర్లు ఇక్కడ 70 శాతం దాకా ఓట్లు వేశారు. మొత్తం 2019తో ప్రస్తుత పోలింగ్ శాతాన్ని పోలిస్తే 3.5 నుంచి 4 దాకా పోలింగ్ శాతం పడిపోయింది.

దీనితో దేశవ్యాప్తంగా తగ్గిన ఓటింగ్ శాతం ఎవరికి మోదం, ఎవరికి ఖేదం అనే విషయమై పార్టీల్లో, పరిశీలకుల్లో భిన్న రీతుల్లో చర్చలు జరుగుతున్నాయి. ప్రస్తుతానికి రెండు దశల ఎన్నికలే ముగిశాయి. ఇంకా ఐదు దశల్లో ఎన్నికలు జరగాలి. 2019 లోక్‌సభ ఎన్నికల్లో 70 శాతం పైగా ఓట్లు పడినప్పుడు బిజెపి 302 లోక్‌సభ సీట్లతో ఘన విజయం సాధించింది. ఈ దఫా ఓటింగ్ శాతం తగ్గడంతో ఓటర్ల నిరాసక్తత నెగటివ్ ఓటును సూచిస్తుందని కాంగ్రెస్ పార్టీ వర్గాలు చెబుతుండగా, ఓటింగ్ తగ్గినా , పెరిగినా తమదే మూడోసారి విజయమని బిజెపి వర్గాలు చెబుతున్నాయి.




## మోటో నుంచి రెండు కొత్త ఇయర్‌బడ్స్..

ప్రముఖ ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల సంస్థ మోటో కొత్త ట్రూ వైర్‌లెస్ ఇయర్ బడ్స్‌ను భారత్‌లో లాంచ్ చేసింది.మోటో బడ్స్ మోటో బడ్స్ం పేరిట రెండు మోడల్స్‌ను ఆవిష్కరించింది. 50%ఎదీ, 46ఎదీ% యాక్టివ్ నాయిస్ క్యాన్సిలేషన్‌కు సపోర్ట్‌తో ఆకర్షణీయమైన రంగుల్లో వీటిని తీసుకొచ్చారు. వీటి ధర, ఫీచర్లపై ఓ లుక్కేయండి.మోటో బడ్స్ ధర రూ.4,999గా కంపెనీ నిర్ణయించింది. కోరల్ పీచ్, గ్లేసియర్ బ్లూ, స్టార్‌లైట్ బ్లూ రంగుల్లో లభిస్తుంది. త్వరలో మరిన్ని రంగుల్లో అందుబాటులోకి రానుంది. ఐసీఐసీఐ బ్యాంక్ క్రెడిట్ కార్డు ద్వారా కొనుగోలు చేసే వారికి



రూ.1,000 ఇన్‌స్టంట్ డిస్కౌంట్ లభిస్తుంది. ఈ ఇయర్‌బడ్స్‌లో 12. డ్రైవర్స్ అమర్చారు. 50వరకు యాక్టివ్ నాయిస్ క్యాన్సిలేషన్ సదుపాయం ఉంది.

# దలాల్ దఢేల్: భారీ నష్టాల్లో సూచీలు..

## 6 లక్షల కోట్లు ఆవిరి

మంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ల పతనం కొనసాగుతోంది. గురువారం సూచీలు భారీ నష్టాలను నమోదు చేశాయి. సార్వత్రిక ఎన్నికలు, మెప్పించని క్యూ4 ఫలితాలు వంటి మార్కెట్ సెంటిమెంట్‌కు కారణమయ్యాయి.ముఖ్యంగా ప్రధాన షేర్లలో అమ్మకాల ఒత్తిడి, విదేశీ సంస్థాగత మదుపరుల అమ్మకాలు సూచీలను పడేశాయి. సెన్సెక్స్‌లో వెయ్యి పాయింట్లు కోల్పోగా.. నిఫ్టీ 22 వేల స్థాయిని కోల్పోయింది. మదుపరుల సంపదగా భావించే బీఎస్‌ఈ నమోదిత కంపెనీల మొత్తం విలువ రూ.6 లక్షల కోట్లు క్షీణించి రూ.393 లక్షల కోట్లకు చేరింది.సెన్సెక్స్ ఉదయం 73,499.49 పాయింట్ల (క్రితం ముగింపు 73,466.39) వద్ద నష్టాల్లో ప్రారంభమై రోజంతా నష్టాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 72,334.18 కనిష్ఠానికి చేరిన సూచీ.. చివరికి 1062.22 పాయింట్ల నష్టంతో 72,404.17 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 345 పాయింట్లు కోల్పోయి 21,957 పాయింట్ల వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 83.51గా ఉంది. సెన్సెక్స్‌లో టాటా మోటార్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ షేర్లు మినహా మిగిలిన అన్ని షేర్లూ నష్టపోయాయి. బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధర కాస్త పెరిగి 84.16 డాలర్లకు చేరింది.



మారుతీ సుజుకీ స్విఫ్ట్ మరింత కొత్తగా.. ధర రూ.6.50 లక్షలు

**కారణాలు ఇవే..**

సార్వత్రిక ఎన్నికల్లో మూడు దశల్లో పోలింగ్ పూర్తయిన వేళ పోలింగ్ సరళిపై మదుపరుల్లో ఒకింత అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఎన్నికల ముందు ఉన్న ఉత్సాహం సన్నగిల్లింది. ముందుగా ఊహించినట్లు ఫలితం పూర్తిగా తలకిందులయ్యే అవకాశం లేనప్పటికీ.. ఊహించినట్లుగా ఫలితం ఉండకపోవచ్చన్న అంచనాలు మార్కెట్ల పతనానికి కారణమని విశ్లేషకులు చెబుతున్నారు. సూచీల్లో అధిక వెయిటేజీ కలిగిన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఎల్‌అండ్‌టీ, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఐటీసీ షేర్లలో అమ్మకాల ఒత్తిడీ సూచీలను పడేశాయి. అంతర్జాతీయంగా సానుకూల సంకేతాలు లేకపోవడం సూచీలకు మరో దెబ్బ. దేశీయంగా వెలువడుతున్న క్యూ4 ఫలితాలూ మదుపరులను పెద్దగా మెప్పించడం లేదు. మరోవైపు సమీప భవిష్యత్‌లో మార్కెట్‌ను అంచనా వేయడానికి కొలమానంగా భావించే వోలటాలిటీ ఇండెక్స్ ఇండియా గురువారం మరింత పెరిగి 18 శాతానికి చేరింది. దీంతో మదుపరులు అమ్మకాలకు దిగినట్లు నిపుణులు చెబుతున్నారు.

# ఎస్‌బీఐ లాభం ?21,384 కోట్లు..

## పీఎన్‌బీ లాభం మూడింతలు




ముంబయి: ప్రభుత్వరంగ బ్యాంకులైన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా , పంజాబ్ నేషనల్ బ్యాంక్ మెరుగైన త్రైమాసిక ఫలితాలను ప్రకటించాయి. మార్చితో ముగిసిన చివరి త్రైమాసికంలో ఎస్‌బీఐ రూ.21,384 కోట్లు ఆర్జించగా..పంజాబ్ నేషనల్ బ్యాంక్ లాభం మూడింతలు పెరిగింది.2023-24 ఆర్థిక సంవత్సరం మార్చి త్రైమాసికంలో ఎస్‌బీఐ రూ.21,384.15 కోట్ల ఏకీకృత నికర లాభాన్ని నమోదు చేసింది. గతేడాది ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.18,093.84 కోట్లతో పోలిస్తే 18.18 శాతం వృద్ధి నమోదైంది. స్టాండలోన్ పద్ధతిలో నికర లాభం 16,694.51 కోట్ల నుంచి రూ.20,698.35 కోట్లకు పెరిగింది. పూర్తి ఆదాయం రూ.1.06 లక్షల కోట్ల నుంచి రూ.1.28 లక్షల కోట్లకు పెరిగింది. ఇక పూర్తి ఆర్థిక సంవత్సరానికి ఏకీకృత ప్రాతిపదికన నికర లాభం రూ.55,648.17 కోట్ల నుంచి రూ.67,084.67 కోట్లకు పెరిగింది. స్థూల నిరర్థక ఆస్తులు 2.78 శాతం నుంచి 2.24 శాతానికి తగ్గినట్లు బ్యాంక్ తెలిపింది.

**పీఎన్‌బీ బంపర్ రిజల్ట్స్**

పంజాబ్ నేషనల్ బ్యాంక్ మూడింతల లాభాన్ని నమోదు చేసింది. అంతకుముందు త్రైమాసికంలో రూ.1159 కోట్ల నికర లాభాన్ని ఆర్జించగా.. తాజాగా ఆ మొత్తం 3,010 కోట్లకు పెరిగింది. బ్యాంక్ కోర్ ఆదాయం పెరగడం, బ్యాడ్ లోన్స్ తగ్గడం లాభం పెరుగుదలకు దోహదం చేసింది. సమీక్షా త్రైమాసికంలో బ్యాంక్ మొత్తం ఆదాయం సైతం రూ.27,269 కోట్ల నుంచి రూ.32,361 కోట్లకు పెరిగింది. వడ్డీ ఆదాయం రూ.23,849 కోట్ల నుంచి రూ.28,113 కోట్లకు చేరింది. స్థూల నిరర్థక ఆస్తులు 8.74 శాతం నుంచి 5.73 శాతానికి తగ్గినట్లు బ్యాంక్ తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో తెలిపింది.



## ఎవరు కాదన్నా..కోహ్లీనే ఈ తరం అత్యుత్తమ బ్యాటర్

ప్రపంచవ్యాప్తంగా ప్రస్తుతం ఉన్న క్రికెటర్లలో అత్యుత్తమం ఎవరంటే? ఠక్కున విరాట్, రోహిత్, స్టీవ్ స్మిత్, రూట్, కేన్ విలియమ్సన్ పేర్లు చెబుతారు.వీరిలో ఒక్కరినే ఎంచుకోవాలంటే మాత్రం కాస్త తటపటాయిస్తారు. అయితే, ఈ తరం బెస్ట్ బ్యాటర్ విరాట్ కోహ్లీనేనని భారత మాజీ స్టార్ ఆల్‌రౌండర్ యువరాజ్ సింగ్ వెల్లడించాడు. వచ్చే వరల్డ్ కప్‌లో అతడు కీలక పాత్ర పోషిస్తాడని పేర్కొన్నాడు. జూన్ నుంచి ప్రారంభం కానున్న పొట్టి కప్ కోహ్లీకి ఆరోది. తొలిసారి 2012 ఎడిషన్‌లో ఆడాడు. గతేడాది వన్డే ప్రపంచ కప్‌లో అత్యధిక పరుగులు చేసిన ప్లేయర్ కూడా కోహ్లీనే కావడం గమనార్హం.

'ఈ తరంలో అన్ని రికార్డులను కోహ్లీ బద్దలు కొడతాడు. ఎవరు కాదన్నా సరే.. ప్రస్తుత తరానికి అన్ని ఫార్మాట్లలో అతడే బెస్ట్ బ్యాటర్. విరాట్ కూడా టీ20 వరల్డ్ కప్‌ను సగర్వంగా ఎత్తుకోవాలనే లక్ష్యంతో ఉన్నాడు. ఆటను అద్భుతంగా అర్థం చేసుకుంటాడు. క్రీజ్‌లో చివరివరకూ అతడు ఉన్నాడంటే.. మ్యాచ్‌ను ముగించగల సత్తా ఉంది. చాలా సందర్భాల్లో విరాట్ ఒంటరిగానే భారత్‌ను గెలిపించిన సందర్భాలూ ఉన్నాయి.

ఒక్కసారి కుదురుకుంటే ఎలాంటి లక్ష్యాన్నైనా టీమ్‌ఇండియా ఛేదించినట్లే. ఏ బౌలర్‌పై ఎటాకింగ్ గేమ్ ఆడాలి.. కేవలం సింగిల్స్‌తోనే సరిపెట్టుకున్నాడంటే ప్రత్యర్థి బౌలింగ్‌ను గౌరవించి.. ఏమాత్రం అవకాశం వచ్చినా దూకుడు మొదలెట్టేస్తాడు.



## రోహిత్‌ను కోల్‌కతా ఓపెనర్‌గా చూడాలనుంది

భారత కెప్టెన్ రోహిత్ శర్మ ఐపీఎల్ భవితవ్యంపై పాకిస్థాన్ మాజీ ఆటగాడు వసీమ్ అక్రమ్ కీలక వ్యాఖ్యలు చేశాడు. ముంబయి కెప్టెన్సీ బాధ్యతల నుంచి తప్పించి పాండ్యకు అప్పగించిన సంగతి తెలిసిందే.అప్పటినుంచి రోహిత్, హార్దిక్ తరచూ వార్తల్లో నిలుస్తున్నారు. ఈ సీజన్‌లో కేవలం బ్యాటర్‌గానే బరిలోకి దిగుతున్న రోహిత్ శుభారంభాలను ఇస్తున్నప్పటికీ.. భారీ స్కోర్లుగా మాత్రం మలచలేకపోతున్నాడు. ఈ క్రమంలో వచ్చే ఏడాది ముంబయి జట్టుకు రోహిత్ ఆడే అవకాశాలు చాలా తక్కువని వసీమ్ అక్రమ్ వ్యాఖ్యానించాడు."నాకు తెలిసి.. రోహిత్ వచ్చే సీజన్ నుంచి ముంబయి జట్టులో భాగస్వామ్యం కాకపోవచ్చు. అతడిని కోల్‌కతా జట్టులో చూడాలని ఉంది. ఓపెనర్‌గా రోహిత్.. మెంటార్‌గా గౌతమ్ గంభీర్, అయ్యర్ కెప్టెన్.. ఇలా ఊహించుకుంటేనే భలేగుంది. కోల్‌కతా బ్యాటింగ్ లైనప్ చాలా బలమైంది. ఈడెన్ గార్డెన్స్‌లో రోహిత్ రాణిస్తాడనే నమ్మకం ఉంది.

# కేఎల్ రాహుల్ కెప్టెన్సీ వదిలేస్తాడా?

## వచ్చే మెగా వేలానికి ముందు భారీ షాక్ తప్పదా



లఖ్‌నవూ కెప్టెన్ కేఎల్ రాహుల్‌కు సంబంధించి ఓ ఆసక్తికర విషయం నెట్టింట చక్కర్లు కొడుతోంది. హైదరాబాద్ చేతిలో ఘోర ఓటమి తర్వాత లఖ్‌నవూ ఫ్రాంచైజీ ఓనర్ సంజీవ్ గోయెంకా సారథి కేఎల్‌కు చీవాట్లు పెట్టినట్లు ఉన్న వీడియోలు కూడా వైరల్‌గా మారిన సంగతి తెలిసిందే.దీంతో ఆ జట్టు ఆడే చివరి రెండు మ్యాచులకు రాహుల్ కెప్టెన్‌గా వ్యవహరించకపోవచ్చని తెలుస్తోంది. "లఖ్‌నవూ తన తదుపరి మ్యాచ్‌ను మే 14న ఆడనుంది. దాదాపు వారం రోజుల వ్యవధి. దిల్లీతో తలపడనుంది. తన బ్యాటింగ్‌పై ఏకాగ్రత కోసం కెప్టెన్సీని వదిలేస్తాడని తెలుస్తోంది. ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన లేదు. చివరి రెండు మ్యాచుల్లోనూ గెలిస్తేనే లఖ్‌నవూకు ప్లేఆఫ్స్ అవకాశాలు ఉంటాయి. అయితే మేనేజ్‌మెంట్ ఎలాంటి ఆలోచన చేస్తుందో తెలియదు" అని ఐపీఎల్ వర్గాలు వెల్లడించాయి. కేవలం రెండు మ్యాచ్‌లతో ఆగిపోదని.. ఫ్రాంచైజీకే గుడ్‌బై చెప్పే అవకాశాలు ఉన్నట్లు కూడా కథనాలు వస్తున్నాయి.వచ్చే మెగా వేలానికి ముందు రిటైన్ కూడా కష్టమే!ఐపీఎల్‌లోకి లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ అడుగుపెట్టినప్పటినుంచి కేఎల్ రాహుల్ నాయకత్వం వహిస్తున్న సంగతి తెలిసిందే. 2022, 2023 సీజన్లలో ప్లేఆఫ్స్‌కు దూసుకెళ్లింది. ఈసారి కూడా ఆరంభంలో దూకుడుగా ఆడిన ఆ జట్టు తడబాటుకు గురవుతోంది. గత రెండు మ్యాచుల్లో భారీ ఓటమితో ఆ జట్టు కుదేలైంది. ఇక మిగిలిన మ్యాచుల్లోనూ గెలిచినా.. ప్లేఆఫ్స్‌కు వెళ్తామనే గ్యారంటీ లేదు. దీంతో వచ్చే సీజన్ కోసం కొత్త సారథిని ఎంచుకొనే అవకాశం ఉందని క్రికెట్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. 2025లో జరగనున్న మెగా వేలానికి ముందు.. రిటైన్ చేసుకునే ప్రక్రియలో భాగంగా లఖ్‌నవూ అతడిని అట్టిపెట్టుకొనే అవకాశాలు చాలా తక్కువని వార్తలు వస్తున్నాయి. రెండేళ్ల కిందట రూ. 17 కోట్లు వెచ్చించి కేఎల్ రాహుల్‌ను తీసుకుంది. ఇప్పుడు ఆ జట్టు ఫ్రాంచైజీ ఓనర్ ఇలా కెమెరాల ముందే సీరియస్‌గా మాట్లాడటంతో కేఎల్ రాహులే స్వయంగా జట్టును వీడే ఛాన్స్ ఉందనేది కొందరి వాదన. అసలు వారేం మాట్లాడుకున్నారో బయటకు వస్తే కానీ.. ఈ అనుమానాలకు తెరపడదు.

# సికిందర్ ఆఫర్ అందుకున్న రష్మిక

స్టార్ హీరోల సరసన అలరిస్తోన్న రష్మిక తాజాగా మరో క్రేజీ ఆఫర్ అందుకున్నారు. బాలీవుడ్ అగ్ర కథానాయకుడు సల్మాన్ ఖాన్ సినిమాలో అవకాశాన్ని సొంతం చేసుకున్నారు. ఆ విషయాన్ని ఖరారు చేస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు. 'మీరు ఎన్నో రోజులుగా నా సినిమా అప్‌డేట్స్ కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మీకోసమే ఈ సర్‌ప్రైజ్. 'సికందర్'తో మీ ముందుకు వస్తున్నాను. ఇంత గొప్ప ప్రాజెక్ట్‌లో నటించే అవకాశం రావడం ఎంతో ఆనందంగా, గౌరవంగా ఉంది' అని పేర్కొన్నారు. ఇది ఆమె 25వ సినిమా కావడం విశేషం. తమిళ దర్శకుడు ఎ.ఆర్ మురుగదాస్ దర్శకత్వంలో సల్మాన్ ప్రధానపాత్రలో నటిస్తోన్న చిత్రమే 'సికందర్'. సాజిద్ నడియాడ్‌వాలా నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో మొదట కియారా అద్వాణీ కథానాయికగా ఎంపికైనట్లు వార్తలు వచ్చాయి. తాజాగా రష్మికను తీసుకున్నట్లు టీమ్ పోస్ట్ పెట్టింది. భావోద్వేగాలతో కూడిన యాక్షన్ చిత్రమిదని, సామాజిక అంశం కూడా ఉంటుందని తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న మురుగదాస్ తెలిపారు. వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రానుంది. 'పుష్ప'తో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న రష్మిక ప్రస్తుతం చేతినిండా సినిమాలతో బిజీగా ఉన్నారు. ధనుష్, నాగార్జున ప్రధానపాత్రలో తెరకెక్కుతోన్న 'కుబేర'లో నటిస్తున్నారు. 'రెయిన్ బో', 'ది గర్ల్‌ఫ్రెండ్' వంటి నాయికా ప్రాధాన్యమున్న సినిమాల్లో మెరవనున్నారు. వీటితో పాటు 'పుష్ప ది రూల్'లో శ్రీవల్లిగా ఆకట్టుకునేందుకు సిద్ధమయ్యారు. ఆగస్టు 15న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది.







# సాయిపల్లవి బర్త్‌డే.. విషెస్ చెప్పిన తండేల్ టీమ్



సహజమైన నటనతో ప్రేక్షకుల్ని కట్టిపడేస్తున్న కథానాయిక... సాయిపల్లవి. 'తండేల్'లో బుజ్జితల్లిగా సందడి చేయనుంది. కథానాయకుడు నాగచైతన్య జాలరి పాత్రలో కనిపిస్తే... సాయిపల్లవి ఆయనతో కలిసి అల్లరి చేయనుంది. గురువారం సాయిపల్లవి పుట్టినరోజు. ఈ సందర్భంగా బుధవారం 'తండేల్'లోని ఆమె లుక్‌ని విడుదల చేశారు. సాగర తీరాన కూర్చుని నవ్వుతూ ఫోన్‌లో మాట్లాడుతున్న ఆ లుక్ ఎంతో ఆహ్లాదాన్ని పంచుతోంది. గురువారం సాయిపల్లవి పుట్టినరోజు ప్రత్యేకంగా ఓ వీడియోని విడుదల చేస్తున్నట్టు సినీ వర్గాలు తెలిపాయి. చందూ మొండేటి దర్శకత్వంలో గీతా ఆర్ట్స్ పతాకంపై రూపొందుతున్న చిత్రమిది. బన్నీ వాస్ నిర్మాత. అల్లు అరవింద్ సమర్పకులు. దేవిశ్రీప్రసాద్ స్వరాలు సమకూరుస్తున్నారు.




# విశ్వక్‌సేన్.. గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి

మాస్ కా దాస్ విశ్వక్‌సేన్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. వీటిలో ఒకటి గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి. ఛల్ మోహన్ రంగ ఫేం కృష్ణ చైతన్య దర్శకత్వం వహిస్తున్నాడు. ఇటీవలే హీరో హీరోయిన్ల లిప్‌లాక్ పోస్టర్‌ను విడుదల చేస్తూ.. ఎమోషన్స్‌తో మిమ్మల్ని షాక్‌కు గురి చేసే ఇంటెన్స్ టేల్ త్వరలో మీ ముందుకు రాబోతుందంటూ షేర్ చేయగా ఆన్‌లైన్‌లో వైరల్ అవుతోంది. విశ్వక్‌సేన్ ఈ చిత్రంలో లంకల రత్నగా కనిపించబోతున్నట్టు చేతిలో కత్తిపట్టుకున్న బ్యాక్ లుక్ స్టిల్ ద్వారా తెలియజేశారు మేకర్స్. ఈ మూవీ నుంచి లాంఛ్ చేసిన సుట్టంలా సూసి పోకలా సాంగ్ నెట్టింట మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతోంది. తాజాగా బ్యాడ్ సాంగ్ అప్‌డేట్ అందించారు. మాస్ కా దాస్ కత్తి చేతపట్టుకొని శత్రువులను చీల్చి చెండాతున్నట్టుగా ఉన్న పోస్టర్.. సాంగ్ గూస్‌బంప్స్ తెప్పించేలా ఉండబోతుందని చెప్పకనే చెబుతోంది. ఈ చిత్రాన్ని మే 31న విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు మేకర్స్. రిలీజ్ డేట్ దగ్గరపడుతున్న నేపథ్యంలో ప్రమోషన్స్‌తో హైప్ పెంచేస్తున్నారు. ఈ మూవీలో డీజే టిల్లు ఫేం నేహాశెట్టి (ఔ।రజీ ≁ూఠ।బిబా), అంజలి ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి చిత్రాన్ని శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార సంస్థ బ్యానర్‌తో కలిసి ఫార్చ్యూన్ ఫోర్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. విశ్వక్‌సేన్ మరోవైపు ≁ూ10లో కూడా నటిస్తుండగా.. మీనాక్షి చౌదరి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది.

# సరికొత్త కథలతో విజయ్ ప్రయాణం




లైన్‌లో పెట్టిన మరో మూడు సినిమాలు సరికొత్త కథలతో ప్రయాణం చేయను న్నారు విజయ్ దేవరకొండ. మొద ట్నుంచీ ఆయనది అదే పంథానే. అందుకే యువ కథానాయకుల్లో తనకం టూ ఓ ప్రత్యేకమైన గుర్తింపుని సొంతం చేసుకున్నారు. ఆయన సినీ ప్రయాణం గురించి పొరుగు భాషలు సైతం ఆసక్తిని వ్యక్తం చేశాయి. భవిష్యత్తులో మరిన్ని కొత్త నేపథ్యాల్ని, కొత్త రకమైన పాత్రల్ని స్పృశిస్తూ సినిమాలు చేయడం కోసం రంగం సిద్ధం చేసుకున్నారు. ప్రస్తుతం గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో... స్పై థ్రిల్లర్ చిత్రం చేస్తున్నారు. ఈ సినిమా చిత్రీకరణ విశాఖపట్నంలో జరుగుతోంది. గురువారం తన పుట్టినరోజుని ఈ సినిమా సెట్లోనే జరుపుకోనున్నారు విజయ్. ఈ సినిమా తర్వాత ఆయన చేయనున్న రెండు సినిమాలు ఇప్పటికే ఖరారయ్యాయి. రవికిరణ్ కోలా దర్శకత్వంలో... గ్రామీణ నేపథ్యంలో సాగే ఓ యాక్షన్ డ్రామా కథలో నటించనున్నారు విజయ్. దిల్‌రాజు నిర్మాత. దీంతోపాటు మైత్రీ మూవీ మేకర్స్ సంస్థలో... రాహుల్ సంకృత్యాన్ దర్శకుడిగా ఓ
సి ని వ వా
చేయనున్నారు. రాయలసీమ నేపథ్యంలో సాగే పీరియాడిక్ కథతో ఈ సినిమా తెరకెక్కనుంది. విజయ్ పుట్టినరోజు సందర్భంగా గురువారం ఈ సినిమాని అధికారికంగా ప్రకటించారు. ఓ స్పై థ్రిల్లర్, ఓ పీరియాడిక్ కథ, గ్రామీణ నేపథ్యంలో సాగే మరో చిత్రం... ఇలా విభిన్నమైన కథలతో సరికొత్త ప్రయాణం చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారు విజయ్ దేవరకొండ. తొలిచిత్రంతోనే విజయాన్ని అందుకొన్న రవికిరణ్ కోలా దర్శకత్వంలో విజయ్ దేవరకొండ ఓ సినిమా చేస్తున్నట్లు ఇటీవల ప్రకటించారు. తాజాగా మూవీ యూనిట్ ఓ పోస్టర్ విడుదల చేసింది. 'కత్తినేనే.. నెత్తురు నాదే.. యుద్ధం నాతోనే..' అంటూ రక్తంతో తడిచిన చేయి ఉన్న పోస్టర్‌ను పంచుకుంది. ఈ డైలాగుతో సినిమాపై అంచనాలు పెరిగాయి.

# 31న విడుదల కానున్న భజే వాయువేగం




యూవీ క్రియేషన్స్ సమర్పణలో యూవీ కాన్సెప్ట్స్ బ్యానర్‌పై హీరో కార్తికేయ గుమ్మకొండ నటిస్తున్న చిత్రం 'భజే వాయు వేగం' రిలీజ్ డేట్‌ను మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఈ నెల 31న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా థియేట్రికల్ రిలీజ్‌కు రాబోతోంది. ఈ చిత్రంలో ఐశ్వర్యమీనన్ హీరోయిన్‌గా నటించగా.. 'హ్యాపీ డేస్' ఫేమ్ రాహుల్ టైసన్ కీలక పాత్రను పోషించారు. ప్రశాంత్ రెడ్డి చంద్రపు దర్శకత్వంలో ఈ సినిమాకు అజయ్ కుమార్ రాజు.పి. కో ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. ఎమోషనల్ యాక్షన్ థ్రిల్లర్ గా రూపుదిద్దుకుంటోన్న ఈ చిత్రానికి సంబంధించి ఇప్పటి వరకు విడుదలైన టీజర్, లిరికల్ సాంగ్ మంచి స్పందనను రాబట్టుకోవడమే కాకుండా.. సినిమాపై ఇంట్రెస్ట్ క్రియేట్ అయ్యేలా చేశాయి. బిగ్ స్క్రీన్స్ మీద ఈ సినిమాను చూడాలనే క్యూరియాసిటీ ప్రేక్షకుల్లో ఏర్పడుతోంది. గురువారం ఉదయం 9.09 నిమిషాలకు ఈ సినిమా నుంచి ఫస్ట్ సింగిల్ 'సెట్ అయ్యిందే'ను మేకర్స్ రిలీజ్ చేస్తున్నారు. రీసెంట్‌గా వదిలిన ఈ సాంగ్ ప్రోమోకు శ్రోతలను అలరించిన విషయం తెలిసిందే. తనికెళ్ల భరణి, రవిశంకర్, శరత్ లోహితస్వ తదితరులు ఇతర పాత్రల్లో నటిస్తోన్న ఈ చిత్రానికి రధన్ సంగీతం అందిస్తున్నారు.

# ముగ్గురు స్నేహితుల కథే.. కృష్ణమ్మ

నటుడు సత్యదేవ్ కథానాయకుడిగా నటించిన చిత్రం 'కృష్ణమ్మ' ఈ శు క్రవారం విడుదలవుతోన్న సందర్భంగా ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో సత్యదేవ్ మీడియాతో ముచ్చటించారు.'ఇది ముగ్గురు స్నేహితుల కథ. మంచి జీవితం కోరుకునే ఆ ముగ్గురి కల చెదిరితే వారు ఏం చేశారనేది సినిమా కథాంశం. ఈ సినిమాలో వించిపేట భద్ర అనే క్యారెక్టర్‌లో నటించాను. కొన్ని వాస్తవ సంఘటనల ఆధారంగా దర్శకుడు ఈ రోల్‌ను డిజైన్ చేశారు. ఇందులో లుక్ వేరియేషన్స్ ఉంటాయి, ఆ మేకోవర్ కోసం చాలా కష్టపడ్డాను. సినిమా చూసేటప్పుడు ప్రేక్షకులకు ఈ పాత్రతో ఒక ఎమోషనల్ ట్రావెల్ ఏర్పడుతుంది' అని చెప్పారు.

